Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 124 విశాఖపట్నం, 22 ఫిబ్రవరి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రెండు జాతీయ రహదారులను తక్షణం నిర్మించాలి : జీవీఎల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం బిజెపి రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహా రావు రోడ్లు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఉన్నత అధికారి అనురాగ్ జైన్, MoRTH కార్యదర్శితో ఢిల్లీలో సమావేశమయ్యారు.

**సమావేశ ముఖ్యాంశాలు**

విశాఖపట్నం నుండి అరకులోయ వరకు రెండు జాతీయ రహదారులను తక్షణమే నిర్మించాలి.

ఈ నిర్ణయం ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, మరియు తూర్పు కనుమలలోని అత్యంత సుందరమైన అరకులోయ యొక్క పూర్తి పర్యాటక అవకాశాలను ఉపయోగించుకోవడానికి దోహదం చేస్తుంది.

రెండు రహదారులకు కేంద్రం తక్షణమే నిధుల మంజూరు చేయాలి.

ఎన్‌హెచ్-516బి ద్వారా 4 లేనింగ్‌లతో సహా పెందుర్తి నుండి శృంగవరపు కోట మీదుగా బౌదార వరకు, మరియు బౌదార నుండి ఎన్‌హెచ్-516ఇ ద్వారా అరకు వరకు భూసేకరణ కార్యకలాపాలను ప్రారంభించాలని ఎంపీ జీవీఎల్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**అగనంపూడి టోల్ మూసివేతకు జీవీఎల్ డిమాండ్**

విశాఖ నగరానికి బైపాస్ రోడ్డుగా అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు 51 కిలోమీటర్ల మేర

(మిగతా 2లో)

## వైభవోపేతంగా రాజ శ్యామల యాగం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శారదాపీఠంలో శ్రీ రాజశ్యామల యాగం వైభవోపేతంగా జరిగింది. బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయం జ్యోతి మండపంలో రాజ శ్యామల అమ్మవారి యాగంలో పాల్గొన్న సీఎం జగన్‌తో శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి, ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర సరస్వతి స్వామి పూర్ణాహుతి జరిపించారు.

విశాఖ శ్రీ శారదా పీఠం వార్షికోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. తాడేపల్లి నుండి విశాఖపట్టణం చేరుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విమానాశ్రయం నుంచి నేరుగా శారదా పీఠం చేరుకున్నారు.

మన్యుసుక్త హెూమం పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొని సంకల్పం చెప్పుకొన్నారు. తొలుత మహాస్వామిని దర్శించుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి అనంతరం రాజశ్యామల

(మిగతా 2లో)

## ఏపీ డీఎస్సీలో ఎస్జీటీ అభ్యర్థులకు హైకోర్టు గుడ్ న్యూస్

AP DSC

ఏపీలో తాజాగా విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉన్న ఓ నిబంధన సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు దరఖాస్తు చేసుకుంటున్న డీఈడీ అభ్యర్థు పాలిట శాపంగా మారింది. ఇప్పటికే సుప్రీంకోర్టు దీనిపై స్పష్టమైన తీర్పు ఇచ్చినా దానికి విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం డీఎస్సీలో దాన్ని పొందుపరిచింది. దీనిపై దాఖలైన పిటిషన్ పై నిన్న, ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చింది.

ఏపీ ప్రభుత్వం జారీ చేసిన డీఎస్సీ

(మిగతా 2లో)

## డంపింగ్ యార్డును అనకాపల్లి నుండి తరలించేందుకు కృషి చేస్తాం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తమ ప్రభుత్వం వచ్చాక అనకాపల్లి ప్రజలను పట్టిపీడిస్తున్న జీవీఎంసీ జోన్ కార్యాలయంలో డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి తరలించేందుకు కృషి కృషి చేస్తానని జనసేన నాయకులు కొణిదెల నాగబాబు హామీ ఇచ్చారు. బుధవారం ఆయన అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న డంపింగ్ యార్డ్‌ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తు పోతూ ఉంటాయని, ఏదైనా నిర్ణయాన్ని తీసుకునే బాధ్యత అధికారులకే ఉంటుందన్నారు. డంపింగ్ యార్డ్ అనేది ఊరికి దూరంగా ఉండాలని, అటువంటిది జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం పద్ధతి కాదన్నారు. అనకాపల్లి పట్టణ నడిబొడ్డున డంపింగ్ యార్డు ఉండడం చాలా



బాధేస్తోందని అన్నారు. స్కూళ్లు, కాలేజీలు ఉండే చోట ఇటువంటి సమస్య తలెత్తడం కారణంగా శ్వాసకోశ వ్యాధులు, అంటురోగాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. రోజు రోజుకి వాయు కాలుష్యం తీవ్రత ఎక్కువ అవుతోందని ఆవేదన వ్యక్తం

(మిగతా 2లో)




## వార్డుల అభివృద్ధికే ప్రాధాన్యత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె గాజువాక 75వ వార్డు పరిధిలోని పెదగంట్యాడ, సీతానగరం, నెల్లిముక్కు దోమేటి వీధి, నీలాపు వీధి, తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.4.82 కోట్ల వ్యయంతో బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ, జిమ్, పిల్లల ఆట వస్తువులు, కళ్యాణ మండపం, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ, సిసి రోడ్లు, ఎస్.డబ్ల్యూ కాలువలు నిర్మాణానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ పులి ఝాన్సీ లక్ష్మీబాయి, జోనల్ కమిషనర్ బంటు సన్యాసి నాయుడుతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర్ మేయర్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. 75వ వార్డులో 327.50

(మిగతా 2లో)




సమాజానికి స్వచ్ఛందంగా సేవ చేయాలనే వారి జీవితకాల నిబద్ధతకు ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డును డాక్టర్ డామ్ మున్నీ ఐరకు ప్రదానం చేశారు.




## శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకార మహోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో ప్రసిద్ధి చెందిన ఇసుక కొండ సత్యనారాయణ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొరిపిల్లి ఆనంద్‌తో కలిసి ట్రస్ట్ సభ్యులు కలిసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. కోలాటం, మేళ తాళాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్, సభ్యులు పెంటపిల్లి వెంకట్, చింతపల్లి సత్యవతి, బెవర దేవి మహేష్, చిన్నా శ్రీధర్, బెరా అశోక్, మానేపల్లి రమణి, బుడ్డిగ మాధవి, పనిహార నరసింహమూర్తిలతో ఆలయ కార్యనిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఎమ్మెల్యే వాసుపల్లి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 'ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యనారాయణ ఇసుక కొండ స్వామి వారి దేవస్థానం ప్రతిష్టను మరింత పెంచే విధంగా అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాలని' సూచించారు. ట్రస్ట్ చైర్మన్ కొరిపల్లి ఆనంద్ మాట్లాడుతూ 'కష్టపడిన వారిని గుర్తించి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన బాధ్యతను తామంతా కలిసి ఆలయ అభివృద్ధికి తోడ్పడతామని' తెలిపారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)

# జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ఫిబ్రవరి 25న, మన విశాఖపట్నంలో!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే జీ తెలుగు మరోసారి తన సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు ప్రతిభగల పిల్లలని ఆడిషన్కి ఆహ్వానిస్తోంది. - డ్రామా జూనియర్స్ సీజన్ 7 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది.




3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం అన్ అండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (ఫిబ్రవరి 25న) రోజు, శ్రీ ఆచార్య జూనియర్ కాలేజీ, హెరిటల్ టైకూన్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9100054301 నెంబర్కి కాల్ చేయవచ్చు.

మీ పిల్లల్లోని ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు ఈ ఆదివారం, ఫిబ్రవరి 25న విశాఖపట్నం వచ్చేస్తోంది మీ జీ తెలుగు!

# నీలకంఠాపురంలో నాటు సారా పట్టివేత, కేసు నమోదు

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యపేట మండలంలో నీలకంఠాపురం గ్రామంలో నాటుసార అమ్ముతున్నట్టు బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ ఈశ్వరరావు మరియు స్టేషన్ సిబ్బంది వెళ్లారు. నాటుసారాను అక్రమంగా అమ్ముతున్న యన్నంశెట్టి చెల్లం నాయుడు అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద ఉన్న 90 లీటర్ల నాటుసారను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.



# కనీస వేతనాలు అమలు చేయకుంటే ఆందోళన చేస్తాం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎంప్లాయిస్, కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు చేయకుంటే ఆందోళన చేస్తామని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ హెచ్చరించారు బుధవారం స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి సమితిసమావేశం జరిగింది. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి నెల 7వతేది లోపు జీతాలు చెల్లించాలనీ, పి. ఎఫ్, ఇ ఎస్ ఐ అములు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఆసుపత్రి సమితి ఎన్నిక జరిగింది గౌరవ అధ్యక్షులుగా వడ్డాది పోలరావు, అధ్యక్షులు వి అప్పలరాజు, కార్యదర్శి సింగం పల్లి సత్యవతి, కోశాధికారిగా సొమ్మదుల రాజు, ఉపాధ్యక్షులుగా యర్రం శెట్టి వెంకటి, సహాయ కార్యదర్శి బొమ్మల లోవ రాజు, సభ్యులుగా గూడూపు ఝాన్సీ, ఎర్రం శెట్టి వినోద్, జగన్నాధం, లక్ష్మి, జ్యోతి ఎన్నికయ్యారు. వీరికి ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్. వి. రమణ, సంఘం జిల్లా కన్వీనర్ కొన లక్ష్మణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి కాంట్రాక్టర్ కార్మికులకు నెలలు తరబడి జీతాలు చెల్లించకుంటే కార్మికులు ఏమీ తిని బ్రతకాలి అని ప్రశ్నించారు. తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# పత్రికా విలేకరులపై, సంస్థలపై దాడులు తగదు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్, ఈనాడు సంస్థలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ నేత బండారు సత్య నారాయణ మూర్తి అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అవినీతి సొమ్ముతో సాక్షిని పెట్టారు. ఆ సంస్థ నుంచి బయటకు రండి.

రెండు నెలలు తర్వాత మేము అధికారంలో వస్తాం. అప్పుడు సాక్షి సోదరులకు ఎవరు భద్రత కల్పిస్తారని ప్రశ్నించారు. తాము అధికారంలో వచ్చిన తర్వాత సాక్షి పేపర్ పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించండి. రేపు మీ సాక్షికి కూడా ఇదే గతి పడుతుంది. పత్రిక స్వాతంత్రాన్ని హరించే విధంగా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. ప్రశ్నించే పత్రికల విలేకరులపై దాడులు చేయడం తగదన్నారు. శారదా పీఠానికి సిఎం జగన్ వేస్తే ఇన్ని ఆంక్షలు పెట్టడం దారుణం. ఈవెంట్ మేనేజర్ను పెట్టి రోడ్డు మీద ప్రజలను ఎండలో నిలబెట్టడం ఏమిటి? ఎయిర్ పోర్ట్ నుంచి శారదా పీఠం వరకు టిడిపి జండాలను పోలీసులు పీకేశారు. వైసిపి జెండాలను మాత్రం ఉంచారు. ఇదేం సంస్కృతి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వేస్తే కర్ఫ్యూ లాంటి పరిస్థితి ఉండడం ఏమిటి? జగన్ విశాఖ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కొడాలి నాని ఆయన టివి చానల్స్, పత్రికల ప్రతినిధుల పై చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. గుడివాడ అమర్ నువ్వు విశాఖకు ఎన్ని పరిశ్రమలు తెచ్చావో చెప్పాలని అన్నారు. గుడివాడ అమర్ పరిస్థితి గాలిలో ఉంది, టికెట్ కూడా లేని పరిస్థితి అని ఆయన విమర్శించారు.

| | |
|---|---|
| గురువారం 22-02-2024<br>శోభకృత్ నామ సంవత్సరము<br>ఉత్తరాయణం ,శిశిర ఋతువు<br>మాఘ మాసం | పంచాంగం |
| తిథి | : ప. త్రయోదశి ప. 01.40 |
| నక్షత్రం | : పుష్యమి సా. 05.11 |
| వర్జ్యం | : లేదు |

# తెలుగు భాష ఔన్నత్యానికి తెలుగు వారందరూ కృషి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీసెస్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు బల్లా నాగభూషణము అధ్వర్యములో పట్టణ వన్ వే ట్రాఫిక్ జంక్షన్ వద్ద గల తెలుగుతల్లి విగ్రహం వద్ద "అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవము" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూషణము తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ వందనం సమర్పించారు. ఈ సందర్భముగా బల్లా నాగభూషణము మాట్లాడుతూ తెలుగు భాష ప్రపంచ భాషలలో రెండవ స్థానములో నిలవడం ఎంతో గొప్ప విషయం అని అలాగే తెలుగు భాష తియ్యదనం ఏ భాషలో లేదని, దేశభాషలందు తెలుగు లెస్సయని శ్రీ కృష్ణ దేవరాయల వారు చెప్పడమే గాక అమ్యుక్త మాల్యద గ్రంధాన్ని తెలుగు భాషలో వ్రాయడం జరిగింది అని, అటువంటి తెలుగు భాషను ప్రపంచంలో ఉన్న మన తెలుగు వారందరూ గుర్తించి గౌరవించి తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పడానికి కృషి చేయాలి అని బల్లా నాగభూషణం విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణ మోహన్, కార్యదర్శి వినకోట నీలేశ్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, పెది రెడ్ల సుజాత, కాపారపు సత్యనారాయణ, పల్లా వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### రెండు జాతీయ రహదారులను తక్షణం నిర్మించాలి : జీవీఎల్

రూ.2,500 కోట్ల వ్యయంతో పనులు పూర్తయి ఏడాది పైగా అవగా, పాత ఎన్హెచ్16 పై అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన టోల్ప్లాజాను ఇంకా కొనసాగిస్తున్నారని, స్థానికులకు ఎంతో ఇబ్బందిగా పరిణమించిన దాన్ని వెంటనే తొలగించాలని ఎంపీ జీవీఎల్ డిమాండ్ చేశారు. దీనిపై 2024 ఫిబ్రవరి 7వ తేదీన అగనంపూడి సమస్యను పార్లమెంటులో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తాను లేవనెత్తిన విషయాన్ని గుర్తుచేస్తూ, అగనంపూడి టోల్ ప్లాజాను వెంటనే తొలగించాలని ఎంపీ జీవీఎల్ కోరారు.

సమావేశానంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ కార్యదర్శి అనురాగ్ జైన్ సానుకూలంగా స్పందించి విశాఖపట్నం నుంచి అరకు వరకు జాతీయ రహదారుల పనులు వేగవంతం చేస్తామని, అగనంపూడి టోల్ప్లాజాను తొలగిస్తామని హామీ ఇచ్చారని జీవీఎల్ తెలియచేశారు.

### వైభవోపేతంగా రాజ శ్యామల యాగం

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో రాజ్యశ్యామల యాగం పూర్ణాహుతిలో పాల్గొన్నారు.

**రాజ శ్యామల అమ్మవారి దీక్ష పీఠం వద్ద పూజలో పాల్గొన్న సీఎం జగన్**

సాంప్రదాయ దుస్తుల్లో అక్కడి దేవతామూర్తులను దర్శించుకొని, యాగంలో పాల్గొన్నారు. పీఠం ప్రాంగణంలోని దేవతా మూర్తుల ఆలయాలను సందర్శించారు.పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర స్వామి సారథ్యంలో వేదపండితులు, ప్రధాన అర్చకులు సమక్షంలో పూజా క్రతువులు నిర్వహించారు. సుమారు గంటన్నర పాటు జరిగిన యాగం,ఈ పూజలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య మంత్రి జగన్ తో పాటు రాజ్య సభ సభ్యులు, వైసీపీ ఉత్తరాంధ్రా రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి,

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, బి.వి. సత్యవతి, గొడ్డేటి మాధవి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి, అదీప్ రాజ్, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు,జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున, అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఎస్. రవి పట్టన్ శెట్టి, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ డా.కె. ఫక్కీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, అడిషనల్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్లు పీఠంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### ఏపీ డీఎస్సీలో ఎస్జీటీ అభ్యర్థులకు హైకోర్టు గుడ్ న్యూస్

నోటిఫికేషన్లో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను అనుమతించడంపై హైకోర్టు నిన్న ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా నోటిఫికేషన్లో అనుమతి ఇవ్వడాన్ని తప్పుబట్టింది. దీనిపై ఇవాళ విచారణలో ప్రభుత్వం నుంచి వచ్చిన సమాధానం విన్న హైకోర్టు సంతృప్తి చెందలేదు. దీంతో డీఎస్సీ నోటిఫికేషన్లో పేర్కొన్న సదరు నిబంధనపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

నిన్నటి విచారణలో హైకోర్టు డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకారం ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థుల్ని అనుమతించే అంశంపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో ప్రభుత్వంతో మాట్లాడి వాదనలు వినిపిస్తామని ఏజీ శ్రీరామ్ కోరడంతో విచారణ ఇవాళ్టికి వాయిదా పడింది. ఇవాళ విచారణలో ప్రభుత్వ వాదనతో హైకోర్టు సంతృప్తి చెందలేదు. చివరికి ఏజీ శ్రీరామ్ కూడా బీఈడీ అభ్యర్థులను ఎస్జీటీ పోస్టులకు అనుమతించబోమని హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్ లో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను అనుమతిస్తున్న నిబంధనపై స్టే విధిస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఉన్న బీఈడీ అభ్యర్థుల నిబంధనపై స్టే విధించిన హైకోర్టు డీఎస్సీ నియామక ప్రక్రియ కొనసాగించాలి అంటే సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఉండాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. హైకోర్టు తాజా నిర్ణయంతో ఆరు లక్షల మందికి పైగా ఎస్జీటీ అభ్యర్థులకు న్యాయం జరగనుంది.

### డంపింగ్ యార్డును అనకాపల్లి నుండి తరలించేందుకు కృషి చేస్తాం

చేశారు.చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారి పరిస్థితి మరి దారుణంగా ఉందని అన్నారు.

విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు జరుపుతూ అడ్డగోలుగా దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం, కనీసం మట్టి తవ్విన గుంతల్లో ఈ చెత్తను తీసుకెళ్లి పూడ్చివేయాలని ప్రభుత్వానికి సూచించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వత పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు జనసేన నాయకులు పరుచూరు భాస్కరరావు, సుందరపు సతీష్, స్థానిక నాయకులు శ్రీరామదాసు గోవిందరావు, మల్ల శ్రీను, మంగ ఈశ్వరరావు, గంజి సత్య రావు, పావడ కామరాజు, తాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

### వార్డుల అభివృద్ధికే ప్రాధాన్యత

లక్షల రూపాయలతో పెదగంట్యాడ బరియల్ గ్రౌండ్లో బర్నింగ్ ప్లాట్ ఫామ్, మౌలిక సదుపాయాలు, విద్యుత్తు, ఎస్.డబ్ల్యూ కాలువలు, కార్యాలయపు గది మొదలైనవి నిర్మాణానికి, 39.30 లక్షల రూపాయలతో సీతానగరం, దొమేటి వీధి, నీలాపు వీధిలలోని పార్కులో జిమ్ సామాగ్రి, పిల్లల ఆటవస్తుల ఏర్పాటుకు, 20 లక్షల రూపాయలతో నెల్లిముక్కు రామాలయం వద్ద మల్టీలెవెల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, 35 లక్షల రూపాయలతో సీతానగర్ రామాలయం గుడి వద్ద కళ్యాణమండపం నిర్మాణానికి 40 లక్షల రూపాయలతో పెంటమాంబ గుడి వద్ద రక్షణ గోడ నిర్మాణానికి, 19.99 లక్షల వ్యయంతో పెదగంట్యాడ లో సీసీ రోడ్లు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేశామని తెలిపారు.

అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గాజువాక ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని, కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో గాజువాక అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, గాజువాక నియోజక వర్గ సమన్వయ కర్త ఉరుకూటి చందు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకార మహోత్సవం

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో వైసిపి నగర అధ్యక్షులు కోలా గురువులు, 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్, వార్డు అధ్యక్షులు మాసిపోగురాజు, 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం, మాజీ ఆలయ ధర్మకర్త పెంటపల్లి సత్యనారాయణ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ పీతల వాసు, స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ జెర్రిపోతుల ప్రసాద్, వడ్డాది దిలీప్, దశమంతుల మాణిక్యాల రావు, నీలాపు లక్ష్మి, కాకి పద్మ, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ధర్మకర్తల మండలి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)
ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718
మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.
ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్స్టాండ్ రైల్వేస్టేషన్లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.
అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.
సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్మెంట్ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.
లభించే సదుపాయాలు : ఆన్లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.
పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.
24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.
వివరములకు సంప్రదించండి.
9393949345, 8247526179

విశాఖ సమాచారమ్

గురువారం 22-02-2024

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

1952 ఫిబ్రవరి 21, బంగ్లాదేశ్ తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న రోజులవి. బెంగాలీలు తమ మాతృభాషపై పరాయి ఉర్దూ భాషను రుద్దిన పాలకులకు వ్యతిరేకంగా చారిత్రాత్మకమైన సమరం చేస్తున్న కాలమిది. ఈ పోరాటం తీవ్రమై పాకిస్తాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. దాంతో ప్రభుత్వం పాశవిక దాడికి పూనుకుంది. నెత్తూరు ఏరులైంది. ముగ్గురు యువకులు (అబ్దుల్ బర్కత్, రఫీహుద్దీన్ అహ్మద్, షాషియుర్ రహమాన్) అక్కడికక్కడే అశువులు బాశారు. అప్పటి నుంచి ఫిబ్రవరి 21 'మాతృభాషా' ఉద్యమ అమరవీరుల దినమైనది.

1971 తరువాత సరిగ్గా 20ఏళ్ళకు తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్‌గా అవతరించి2ంది. ఒక మాతృభాషా ఉద్యమం జాతీయోద్యమంగా మారి ఒక నూతన ప్రజాస్వామిక మాతృదేశానికి పురుడుపోయడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన అపురూపమైన విషయం.

ఇంతటి మహత్తర చారిత్రక దినాన్ని అంతర్జాతీయ మాతృభాషా దినంగా గుర్తించమని బంగ్లాదేశ్ ప్రభుత్వం 'యునెస్కో (ఐక్యరాజ్య సమితి' విద్యా వైజ్ఞానిక సంస్థ)ను కోరడం, పలుదేశాలు దీన్ని ముక్తకంఠంతో బలపర్చడంతో యునెస్కో అంగీకరించింది. 1999 నవంబరు 17న యునెస్కో చేసిన తీర్మానంతో ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినమైనది. ఈ రోజువెనుక ఇంత చరిత్ర ఉంది. ఈ చరిత్ర వెనుక ఆవేశం ఉంది. ఆ ఆవేశానికి మాతృభాషను ప్రేమించే హృదయం ఉంది.

ఇప్పుడు మాతృభాష గురించి విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. దాని ప్రాధాన్యతను గురించి పరిశోధనలు, పరిశీలనలు, ఉద్యమాలు జరుగుతున్నాయి. మేధావులు భాష మానవ హృదయ స్పందనలకే కాదు, మేధో వికాసానికసైతం దోహదపడుతుందని నిర్ధారించారు. మనిషిని సంపూర్ణ మానవుడిగా తీర్చిదిద్దేది "మాతృభాషే'. మానవుడు మాతృభాషలోనే పరిసరాలతో మమేకమవుతాడు, ప్రపంచాన్ని అర్థం చేసుకుంటాడు. మాతృభాషలో పట్టు సంపాదించడం ద్వారా ఇతర భాషలను సులభంగా అర్థం చేసుకుంటాడు. వాటిపై గూడా పట్టు సాధిస్తాడు.

తన స్వంత భాషను సుసంపన్నం చేసుకోవడంలోనే జాతి సంస్కృతి సురక్షితమై ఉంటుంది. ఒక జాతి హృదయం 'భాష'. ఒక జాతి శ్వాస 'భాష'. 'భాష' ను అంతరింపజేసుకోవడం అంటే జాతిని అంతరింపజేసుకోవటమే, పరాధీనం జేసుకోవటమే.

పరభాషల అధిపత్య ధోరణుల వల్ల మాతృభాషలు మృతభాషలుగా మారుతున్నాయని, ప్రపంచంలో 6 వేల భాషలుండగా గత శతాబ్ద కాలంలో దాదాపు 3వేల భాషలు మృతభాషలుగా మారాయని, అందువల్ల మాతృభాషలను పరిరక్షించుకోవాలని, ఏటా ఫిబ్రవరి 21 నాడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రపంచ ప్రజలంతా తప్పక జరుపుకోవాలని యునెస్కో నొక్కి చెప్పడం జరిగింది. ఏ భాషలోనైనా 30 శాతం మంది పిల్లలు ప్రాథమిక విద్యను మాతృభాషలో అభ్యసించకుంటే ఆ భాష క్రమేపి మృతభాషగా మారే ప్రమాదముందని 'యునెస్కో హెచ్చరించింది. ప్రస్తుతం ఆ కోవలో తెలుగు భాష కూడా ఉండటం విచారకరం,

1975 వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 5ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి ఎన్నో అధికార భాష సంఘాలు పనిచేశాయి, మరెన్నో ఉపసంఘాలు నియమించారు, ప్రతి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవము నాడు, తెలుగు భాషా దినోత్సవము నాడు, పాలకులు వేదికలనెక్కి ఎన్నో హామీలు గుప్పించారు, కాని మాతృభాష అభివృద్ధిదిశగా అడుగులు పడలేదు, ఇప్పటికైన తెలుగు రాష్ట్రాలలో బోధనా భాషగాను, పాలనా భాషగాను తెలుగు భాషను అమలు చేసిననపుడే తెలుగు భాష మృత భాషగా మారే ప్రమాదం తప్పుతుంది.

## సమత కళాశాల క్రీడాకారులు గవర్నమెంట్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ఉన్న సమత డిగ్రీ పీజీ కళాశాల. కళాశాలలో డిగ్రీ బీకాం చదువుతున్న విద్యార్థినులు జి.కవిత, పి.ఇందు ఇరువురు తిరుమల తిరుపతి దేవస్థానంలో బిజినెస్ అధికారులుగా సెలక్ట్ అయ్యారు. దీనికి కళాశాల డీన్ విజయ్ రవీంద్ర, సెక్రటరి రవీంద్ర, కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డా॥ జి.శ్రీనివాసరావు, కళాశాల హెచ్‌ఓడీలు పద్మజ, దేవిక, మాధవి లత, హైమ, రమేష్, సత్యమురళి, రమణ, ఎన్ఎస్ఎస్ పీఓ మరియు వ్యాయామ విభాగ అధిపతి జి.రామకృష్ణ ఇరువురు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

**NAME CHANGE**

I, G Srikant S/o G Ananda Rao-Door no 50-50-38/12, TPT COLONY, SEETHAMMADHARA Visakhapatnam 530013 , have Changed my minor spelling In My name & shall hereafter be know G Srikanth All purposes for all future purposes.

## అంబేద్కర్ గురుకులంను సందర్శించిన కోఆర్డినేటర్ రూపవతి

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని అంబేద్కర్ గురుకులం పాఠశాలను జిల్లా కోఆర్డినేటర్ రూపవతి సందర్శించారు. పిల్లలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని పరీక్ష టైంలో తీసుకోవాల్సిన వాటిపై సూచనలు సలహాలు ఇచ్చారు. మధ్యాహ్నం భోజనాలను పరిశీలించి అన్నిటిని రుచి చూశారు ఫుడ్ ప్రొవిషన్స్ ను పరిశీలించి సూచనలు ఇవ్వడం జరిగింది అలానే ప్రతిభ కనబరిచిన బాలికలను అభినందించారు. స్కూల్ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సువర్ణ రత్న కుమారి వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఇతర ఉపాధ్యాయులు సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజయ దుర్గా దేవి ఆలయ వార్షికోత్సవ మహోత్సవాల్లో పాల్గొన్న ఎంవీవీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ హనుమంతవాక జంక్షన్ ముడసర్లోవ రోడ్డు సమీపంలో బుధవారం శ్రీ విజయ గణపతి సమేత విజయ దుర్గా దేవి ఆలయ 22వ వార్షిక మహోత్సవాలు శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వార్షికోత్సవంలో పురస్కరించుకొని బుధవారం నుండి అమ్మవారికి సుప్రభాత సేవ అభిషేకములు కుంకుమ పూజలు విశేష పూజలు, కుంకుమార్చనలు మహా నైవేద్యము ప్రసాద విత్తరణ కార్యక్రమాలు దుర్గ హోమము సహస్ర దీపారాధన, ఆలయ నిర్వాహకులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్శనం అనంతరము ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీవీకి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరము మధ్యాహ్నా నుండి ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎంవీవీ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు వితరణ చేపట్టారు. కార్యక్రమములో కార్పొరేటర్ ఉమ్మడి స్వాతి దాస్, ఉమ్మిడి దాస్, శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్ ఎస్ ఎన్ రాజు, కార్యదర్శి వి.నాగభూషణరావు, ఉపాధ్యక్షుడు డి వి ఎల్ ఎన్ స్వామి, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# అనకాపల్లి హద్దులు తెలియని భరత్ లోకేష్ పై విమర్శలు చేయడం తగదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిని అభివృద్ధి చేసి ఉంటే అనకాపల్లి నుండి పోటీ చేసేందుకు అమర్నాథ్‌కు వైసిపి సీటు ఎందుకు ఇవ్వలేదో మలసాల భరత్ కుమార్ తెలపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, మాజీ సర్పంచ్ కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబి), క్లస్టర్ ఇంచార్జి తలారి కాశీ నాయుడు ప్రశ్నించారు. బుధవారం స్థానిక గవరపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లికి ఒక రాజకీయ టూరిస్ట్‌గా వచ్చిన భరత్ కుమార్‌కు అనకాపల్లి నియోజకవర్గం సరిహద్దులు కూడా పూర్తిగా తెలియవని లోకేష్ శంఖారావం జరిగిన స్థలం అనకాపల్లి సౌత్ వన్‌లోకి వస్తుందని విషయం కూడా తెలియక పక్క నియోజకవర్గంలో సభ పెట్టామని చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అవినీతి జగన్ రెడ్డికి తెలిసే అనకాపల్లి సీటు ఇవ్వలేదన్నారు. మంత్రి అమర్నాథ్ అనకాపల్లిని అభివృద్ధి చేస్తే సీటు ఎందుకు ఇవ్వలేదో మీకు ఎందుకు సీటు ఇచ్చారో సమాధానం చెప్పాలని భరత్‌ను ప్రశ్నించారు.

మలసాల కుటుంబం టీడీపీ పార్టీకి చేసిన ద్రోహం గురించి ప్రజలందరికీ వివరిస్తాం. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ 2500కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే, మంత్రి అమర్నాథ్ 500కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఆరోపించారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని మూసినందుకు రైతులే వైకాపా నాయకులకు గుండ్లు కొట్టించడానికి సిద్ధంగా ఉన్నారన్నారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ని కాపులే ఓడిస్తారనే భయంతోనే జగన్ అనకాపల్లి సీటు ఇవ్వలేదన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ అంతలా అభివృద్ధి చేస్తే ఎందుకు పోటీ చేయటం లేదు. పోటీ చేయమనండి ప్రజలు కోడి గుడ్లతో కొడతారని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ అంటే వైకాపా శ్రేణులకే ఇష్టం లేదు అందుకే అమర్నాథ్‌కు సీటు ఇవ్వాలనీ ఒక్క వైకాపా కార్యకర్త అయినా మాట్లాడలేదు. కనీసం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టలేదు. నాలుగేళ్లుగా కేంద్రీయ విద్యాలయం గురించి చెప్పడం, ప్రజలందరూ చూడడం అలవాటు అయిపోయింది. అనకాపల్లి ప్రజలకు ఎంపి సత్యవతి ఏం చేశారో చెప్పే ధైర్యం ఉందా? పార్లమెంట్లో నియోజకవర్గ సమస్యలపై చర్చించింది తక్కువ ఫోటోలు ఎక్కువ అని విమర్శించారు. అనకాపల్లికి వచ్చిన మెడికల్ కాలేజీని తరలించుకుపోయినా ఎంపి సత్యవతీ ఏం చేశారో ప్రజలకు చెప్పాలి అని నిలదీశారు.

టిడిపి-వైకాపా హయాంలో అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధం అన్నారు. సాక్ష్యాధారాలతో సహా నాలుగు రోడ్ల జంక్షన్‌కి వస్తాము. దమ్ముంటేచర్చకు రావాలని వైసిపి నేతలకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీ, శెట్టి వెంకట రమణ, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, మధుపాడ నరసింగరావు, అక్కిరెడ్డి రమణబాబు, సైనిక్ సత్యనారాయణ, మొయ్యా నూకరాజు, పృథ్వీ, ప్రదీప్, పిట్లా హరీష్, జెర్రీపోతుల నూకరాజు, కరణం కోటి, ముప్పిడి మణికంఠ, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డికి ప్రశ్నించే గళం అంటే భయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రశ్నించే గళం వింటే జగన్ మోహన్ రెడ్డికి వణుకు అందుకే ఆయనకు ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు, మీడియా అంటే భయం. ఆయన భయాన్ని కప్పిపుచ్చుకునేందుకే మీడియాపై దాడులు చేస్తున్నారని, ఓటమితో పాటు పరాభవం ఖాయమని తెలిసి ఉద్దేశ పూర్వకంగానే మీడియా సంస్థలు, ప్రతినిధులపై వైసీపీ రౌడీల ముఠాతో జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ నియంత పాలనను ఎండగట్టారు. చొక్కాలు మడత పెట్టండి అంటూ జగన్ రెడ్డి సభలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో వైసిపి కార్యకర్తలు మీడియా ప్రతినిధులపై, సంస్థలపై దాడులకు తెగబడుతున్నారని, జగన్ రెడ్డి ప్రతి సభలలోను ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, మీడియా పేరు ఎత్తకుండా ఏనాడు సభలు ముగించలేదని అంటే ఆ పత్రికలపై మీడియాలపై ఎంత అక్కసు ఉందో అర్థమవుతోందని నాగ జగదీష్ అన్నారు. ఆఖరికి జగన్ రెడ్డి సభలలో చంద్రబాబును పవన్ కళ్యాణ్‌ను ఏక వచనంతో మాట్లాడుతూ వారి ఫోటోలు ఫ్లెక్సీలు పెట్టించి చెప్పులతో తన్నించి చూడడం అతని సైకోతత్వానికి నిదర్శనమని నియంతలకు, నిరంకుశ్వత పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదని ఇలాంటి వారు కాలగర్భంలో కలిసిపోవడం చరిత్రలో చూసామని, జగన్ రెడ్డికి అదే గతి పడుతుందని, చరిత్ర హీనులుగా మిగిలిపోతారని నాగ జగదీష్ అన్నారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు మాట్లాడుతూ జగన్ రెడ్డి నవరత్నాలు పేరుతో చేస్తున్న మోసపు సంక్షేమాన్ని ఒక్కొక్క నవరత్నం వెనుక ఉన్న అవినీతి అక్రమాలను మీడియా సంస్థలు ఎక్కడకక్కడ ఎండగట్టడాన్ని తట్టుకోలేని జగన్ రెడ్డి ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వ్యక్తులపై దాడులు చేయించడం జగన్ రెడ్డి చర్యలు దుర్మార్గమని కాశీనాయుడు అన్నారు. జగన్ రెడ్డి 5 సంవత్సరాలలో అవినీతిక పాల్పడిన ప్రతి అంశాన్ని అక్రమాలను భూకబ్జాలు, ఇసుక దోపిడీని మీడియాలోనూ పత్రికల్లో కథనాలపై వస్తున్న వాటిని జీర్ణించుకోలేని జగన్ రెడ్డి వీరిపై దాడులు చేయించడం సైకో పాలనకు నిదర్శనమని, నిన్న అనంతపురం జిల్లా రాప్తాడు సభలో జగన్ రెడ్డి వైసీపీ సైకోగ్యాంగ్‌తో ఈనాడు కార్యాలయం పై పోలీసులు సమక్షంలో దాడులు చేయించారని పత్రికలు మీడియాలపై ఉక్కు పాదం మోపేందుకు నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2007 ఫిబ్రవరి 27న జీవో 938 విడుదల చేస్తే తండ్రి వారసత్వాన్ని కొనసాగింపుగా జగన్ రెడ్డి 20 అక్టోబర్ 2019 న జీవో నెంబర్ 2430 ని విడుదల చేశారని తండ్రి మహామేత రాజశేఖరరెడ్డి బాటలోనే నడుస్తున్నారని కాశీ నాయుడు అన్నారు. ప్రజా పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులు, విలేకరులు, మీడియా, పత్రికలపై జులుం చెలాయించి పత్రికా ఫ్యాక్షను అనుసు వేసే ప్రయత్నం చేస్తుందని, జగన్ రెడ్డి ఎన్ని దాడులు చేయించిన ఎంతమంది జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేసిన, ప్రశ్నించే ప్రజా గొంతుకును ఎవరు ఆపలేరని, అరచేతును అడ్డం పెట్టుకొని సూర్యకాంతిని ఆపలేరనేది ఎంత నిజమో ఇది కూడా అంతేనని జగన్ తెలుసుకోవాలని నాగ జగదీష్ కాశీనాయుడు హెచ్చరించారు. పత్రికలపై దాడి చేయించమని జగన్ రెడ్డి ఉసిగొలుపు తున్నారంటే రాబోయే రోజుల్లో సాక్షి పత్రిక, సాక్షి మీడియా విలేకరులకు భద్రత లేకుండా చేస్తున్నట్లేనని నాగ జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు పాల్గొన్నారు.

## మీడియాపై వైసీపీ దాడులను ఖండించిన పరవాడ జర్నలిస్టు సంఘాలు



**పరవాడ (విశాఖ సమాచారమ్):** మీడియాపై దాడి హేయమైన చర్య దాడిని తీవ్రంగా ఖండించిన పరవాడ జర్నలిస్టు సంఘ సభ్యులు ఈ సందర్భంగా బుధవారం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. వైసిపి సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి అనంతపురం జిల్లా రాప్తాడులో ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ అల్లరి మూకలు రెచ్చిపోయి మూకుమ్మడిగా వందలాది మంది చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత హేయమైన చర్య. ఇంత అమానుషంగా ప్రవర్తించి దాడి చేయడం నీచమైన చర్య అని పరవాడ జర్నలిస్టు సంఘ సభ్యులంతా తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ దాడిలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనకి మా పరవాడ జర్నలిస్టు సంఘం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు. యజమాన్యల ఆదేశాల మేరకు పాత్రికేయులు విధులు నిర్వహిస్తారు. పార్టీలపై కక్షపూరిత వైఖరిని పాత్రికేయులపై చూపించడం దుర్మార్గము. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

## బాలాజీ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన అక్కరమాని చినబాబు




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** చిన్నబాబు యువసేన ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు మరియు 1000/- నగదు అందజేయటం జరిగింది. చిట్టివలస కొత్తపేట వాస్తవ్యులు అనంతారపు లక్ష్మి కుమారుడు బాలాజి కొంత కాలంగా వెన్నుపూస దెబ్బతిని మంచానికే పరిమితం అయ్యాడు. ఇటువంటి పేద కుటుంబం గురించి వెంపాడ శ్రీనివాసరెడ్డి అక్కరమాని చిన్నబాబుకి తెలియజేసిన వెంటనే స్పందించిన చిన్నబాబు యువసేన టీం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు మరియు 1000/- నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్కరమాని చిన్నబాబు, సునీల్, చిన్నరెడ్డి, వెంకట్ పాల్గొన్నారు. వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డికి ఇక నుండి చిన్నబాబు యువసేన తరుపున ఏ విధమైన సేవా కార్యక్రమాలకైనా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తాము అని తెలియజేశారు.

## నేడు విజయరామరాజుపేట మరిడిమాంబ ఉత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన విజయ రామరాజుపేట మరిడి మాంబ ఉత్సవం గురువారం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పలకా రాము తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్టే ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ, విజయరామరాజుపేట గ్రామ కమిటీ భారీ ఎత్తున సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఆలయ ప్రాంతమంతా విద్యుత్ దీపాలంకరణ, భారీ విద్యుత్ కటౌట్లను ఏర్పాటు చేశారు. ఆలయం పూలతో అందంగా అలంకరించారు. ఉత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన సాంస్కృతిక కార్యక్రమాలు, నేల వేషాలు ఏర్పాటు చేశారు. సంగీత కచేరీలు, బుర్రకథలు ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ కమిటీ, ఉత్సవ కమిటీ కోచెర్మన్ బొబ్బిలి అప్పారావు, కోశాధికారి పిట్ల బుడ్డీశ్వర రావు, ఉపాధ్యక్షులు ఆళ్ల సూర్య రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, ఎల్లంకి సత్తిబాబు, జనరల్ సెక్రటరీ ఉగ్గిన నర్సింగరావు, ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# వీరికి అధిక కొలెస్ట్రాల్ ముప్పు 100 రెట్లు ఎక్కువగా ఉంటుంది !



మన శరీరానికి కొలెస్ట్రాల్ చాలా అవసరం. ఆరోగ్యకరమైన కణాలను నిర్మించడానికి మన శరీరానికి కొలెస్ట్రాల్ అవసరం. శరీరంలో జీవసంబంధ విధులు నిర్వహించాలంటే కొలెస్ట్రాల్ చాలా అవసరం. ఇది శరీరంలో ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్, అడ్రినల్ వంటి హార్మోన్ల తయారీలో సహాయ పడుతుంది. శరీరంలో విటమిన్ D ఉత్పత్తికి కొలెస్ట్రాల్ అవసరం. మితిమీరితేనే ముఖ్యంగా చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువైతేనే ప్రమాదం. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) రక్తంలోంచి చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించటానికి తోడ్పడుతుంది. భారతదేశం నగరాల్లో 25-30% మంది, గ్రామాల్లో 15-20% మంది ప్రజలు అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువైతే గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

కొన్ని ఆరోగ్య పరిస్థితులు, నిశ్చల జీవనశైలి, కుటుంబ చరిత్ర అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతుందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వెల్లడించింది. కొన్ని రకాల అలవాట్లు ఉన్నవారికి, వంశ చరిత్ర అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. వీరికి అధిక కొలెస్ట్రాల్ ముప్పు ఎక్కువగా ఉంటుంది.

సంతృప్త కొవ్వు తీసుకునేవారికి : సంతృప్త కొవ్వు, ట్రాన్స్ ఫ్యాట్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకునే వారికి కొలెస్ట్రాల్ ముప్పు ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. నెయ్యి, వెన్న, కేక్, రెడ్ మీట్, బేకరీ పదార్థాలు, చీజ్ వంటి ఆహార పదార్థాలలో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటాయి. ఈ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదం పెరుగతుంది.

**వ్యాయామం అలవాటు లేని వారికి :** ఎక్కువ కాలం ఆరోగ్యాంగా జీవించడానికి ప్రతిరోజూ కనీసం ఇరవై నిమిషాలైనా వ్యాయామం చేయాలి. మీకు వ్యాయామం చేసే అలవాటు లేకపోయినా, ఏ విధమైన శారీరక శ్రమ లేకపోయినా మీ రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మీరు బరువు ఎక్కువగా ఉంటే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని వెల్లడించింది.

**స్మోకింగ్:** స్మోకింగ్ కారణంగా మీ రక్త నాళాలు దెబ్బతింటాయి. స్మోకింగ్ వల్ల మీ రక్త నాళాలలో కొవ్వు ఎకువగా నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. ధూమపానం అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్‌ను కూడా తగ్గిస్తుంది.

**ఫ్యామిలీయల్ హైపర్ కొలెస్టెరోలేమియా:** కొంతమందికి ఫ్యామిలీయల్ హైపర్ కొలెస్టెరోలేమియా అని పిలిచే వారసత్వం జన్యుపరమైన పరిస్థితి ఉంటుంది. చాలా తక్కువ సాంద్రత ఉన్న లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ కారణంగా ఈ పరిస్థితి చిన్న వయస్సులోనే మొదలవుతుంది. దీనికి చికిత్స చేయకపోతే, వయస్సు పెరిగే కొద్దీ మరింత తీవ్రమవుతుంది.

**వయస్సు కూడా ఒక కారణం:** మీరు వయస్సు పెరిగే కొద్దీ కొలెస్ట్రాల్ ప్రమాదం పెరుగుతుంది. మన శరీరం వయస్సు పెరిగే కొద్దీ రక్తం నుంచి కొలెస్ట్రాల్‌ను తొలగించ లేకపోతుంది. దాదాపు 55 సంవత్సరాల వయస్సులో, పురుషుల కంటే స్త్రీలలో చెడు కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది.

# ఆటోఇమ్యూన్‌కు, లూపస్‌కు తేడా ఏంటి?



మనల్ని కాపాడాల్సిన ఒంట్లోని రోగనిరోధక వ్యవస్థ మనపైనే దాడి చేయడానికి లూపస్‌ను ఉదాహరణ చెప్పవచ్చు. లూపస్ వచ్చిందంటే ఇది ఎక్కడో ఒక చోటుకు మాత్రమే పరిమితం కాదు. చర్మం దగ్గరి నుండి గుండె, కిడ్నీలు, కళ్లు, ఊపిరి తిత్తులు వంటి అన్ని అవయవాల వరకు రోగనిరోధక వ్యవస్థ దాడి చేస్తుంది. లూపస్ చాలా ప్రమాదకరమైనది. అయినప్పటికీ దీని నుండి బయటపడే వీలు ఉంది. మనల్ని కాపాడాల్సిన రోగనిరోధక వ్యవస్థ మనపైనే దాడి చేయడాన్ని ముందే గుర్తించడం అత్యంత కీలక లూపస్ అంటే ఏంటి? ఇంట్లోకి దొంగలు రాకుండా అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు అలెర్ట్ చేయడానికి కుక్కల్ని పెంచుకుంటాం. కానీ అది మనల్నే దొంగ అనుకుని, లేదా అపరిచిత వ్యక్తి అనుకుని దాడి చేయడమే లూపస్‌కు చక్కని విశ్లేషణ.

శరీరంలో రోగనిరోధక వ్యవస్థ ఉంటుంది. దీనినే ఇమ్యూన్ సిస్టం అని అంటారు. ఇది ఒంట్లోకి ప్రవేశించిన హానికారక బ్యాక్టీరియాను, వైరస్‌ను గుర్తించి యాంటీ బాడీలను ఉత్పత్తి చేస్తుంది. హానికారక క్రిములపై దాడి చేయాలని ప్రేరేపించి మనల్ని వాటి నుండి కాపాడుతుంది. ఏ జబ్బు తలెత్తినా అందుకు కారణమైన బ్యాక్టీరియాను, వైరస్‌లను రోగనిరోధక వ్యవస్థ నాశనం చేస్తుంది. కొందరిలో ఈ రోగనిరోధక వ్యవస్థ గాడి తప్పుతుంది. అంటే హానికారక బ్యాక్టీరియాకు, మన శరీర కణ జాలానికి మధ్య అది తేడాను గుర్తించలేక పోతుంది. దాని వల్ల విపరీతంగా స్పందిస్తుంది. యాంటీబాడీలను విపరీతంగా ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీబాడీలు మన శరీర కణ జాలంపైనే దాడి చేయడం మొదలు పెడతాయి. దీనినే ఆటోఇమ్యూనిన్ అంటారు. ఈ జబ్బులు శరీరంలో ఏదో ఒక చోటుకు మాత్రమే పరిమితం అవుతాయి. కానీ లూపస్ శరీరమంతా వ్యాపిస్తుంది. లూపస్ బాధితుల్లో కొందరికి ముఖానికి ఇరువైపులా సీతాకోకచిలుక మాదిరి దద్దుర్లు వస్తాయి. సిస్టమిక్ ల్యూపస్ ఎరిథెమాటసస్ (ఎస్ఎల్ఈ) నే వాడుక భాషలో లూపస్ అంటారు. ఇందులోనూ పలు రకాలు ఉన్నాయి.

# వీరికి థైరాయిడ్ క్యాన్సర్ ముప్పు ఎక్కువ



థైరాయిడ్ క్యాన్సర్ కేసులు ప్రపంచ వ్యాప్తంగానే కాదు భారతదేశంలోనూ వేగంగా పెరుగుతున్నాయి. గత 35 సంవత్సరాలుగా, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనాలు థైరాయిడ్ క్యాన్సర్ ముప్పు మూడు రెట్లు పెరిగింది. మన దేశంలో ఏటా 20,000 కంటే ఎక్కువగా థైరాయిడ్ క్యాన్సర్ కేసులు నమోదవుతుండగా వీళ్లలో దాదాపు 4,000 మంది మృతి చెందుతున్నారు. పురుషుల కంటే మహిళలకు థైరాయిడ్ క్యాన్సర్ ముప్పు నాలుగు రెట్లు ఎక్కువ. 30 ఏళ్లలోపు మహిళల్లో థైరాయిడ్ క్యాన్సర్ కేసులు 121% పెరిగాయని ఒక నివేదిక పేర్కొంది. ముప్పై ఐదు నుంచి అరవై ఏళ్ల మధ్య వయస్సు గల మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ తర్వాత ఎక్కువగా వచ్చేది థైరాయిడ్ క్యాన్సర్.

ఈ క్యాన్సర్ థైరాయిడ్ గ్రంథిలో మొదలై నెమ్మదిగా వ్యాపిస్తూ ఉంటుంది. థైరాయిడ్ క్యాన్సర్ మొదటి దశలో లక్షణాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. అలసట, చర్మం, వెంట్రుకలు, గోళ్లలో మార్పులు వంట లక్షణాలు కొన్ని కనిపిస్తాయి. థైరాయిడ్ క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే శస్త్రచికిత్స, రేడియేషన్, అయోడిన్ వంటి చికిత్సలతో దీన్ని దాదాపుగా పూర్తిగా నయం చేయవచ్చు.

**థైరాయిడ్ క్యాన్సర్ అంటే:** థైరాయిడ్ గ్రంథి మీద గడ్డ లేదా కణితి అపరిమితంగా పెరగడమే థైరాయిడ్ క్యాన్సర్. ఎక్కువ మందిలో వయసు పెరిగేకొద్దీ కనిపించే కణుతుల్లో 95 శాతం వరకూ క్యాన్సర్ కాని కణుతులే ఉంటాయి. గొంతు అడుగుభాగంలో, శ్వాస నాళానికి (విండ్‌పైప్) దగ్గరగా థైరాయిడ్ గ్రంథి ఉంటుంది. ఇది సీతాకోకచిలుక ఆకారంలో ఉంటుంది. శరీర జీవక్రియలలో కీలక పాత్ర పోషించే ఈ గ్రంథి హార్మోన్లను విడుదల చేసే గ్రంథి. థైరాయిడ్ శరీర బరువు, రక్తపోటు, హృదయ స్పందన రేటు, రక్త ప్రవాహం, శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది.

**ఎన్ని రకాలు ఉంటుంది:** థైరాయిడ్ క్యాన్సర్ ఐదు రకాలు ఉంటుంది. వీటిలో పాపిలరీ క్యాన్సర్ ఒకటి. థైరాయిడ్ క్యాన్సర్లలో 80 శాతం ఇవే కనిపిస్తాయి. పిల్లలు రేడియేషన్‌కు గురైనప్పుడు ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుంది. రెండోది ఫాలిక్యులర్ థైరాయిడ్ క్యాన్సర్. మూడవది మెడ్యులరీ థైరాయిడ్ క్యాన్సర్. నాల్గవది ఎనోప్లాసిక్టక్ థైరాయిడ్ క్యాన్సర్. ఇది చాలా తీవ్రమైన, అరుదైన క్యాన్సర్. ఐదవది థైరాయిడ్ లింఫోమా.

**లక్షణాలు:** థైరాయిడ్ క్యాన్సర్ లక్షణాలు క్రమంగా అభివృద్ధి చెందుతాయి. మొదటి దశలో సంకేతాలు, లక్షణాలు ఎక్కువగా కనిపించవు. దీని మొదటి లక్షణం అలసట, జుట్టు, గోర్లు, చర్మంలో కొన్ని మార్పులు కనిపిస్తాయి.

గొంతు బొంగురుపోవడం, మెడ భాగంలో గడ్డ ఏర్పడడం, మింగడంలో ఇబ్బంది తలెత్తడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, లింఫ్ నాళాల్లో నొప్పి, వాపు.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి:** పైన పేర్కొన్న లక్షణాలు కనిపిస్తే పరీక్షలు చేయించుకోవడం మంచిది. అల్ట్రాసౌండ్, నీడిల్ బయాప్సీ, న్యూక్లియర్ స్కాన్, సిటి స్కాన్, ఎమ్మారై, థైరాయిడ్ ఇమేజింగ్ పరీక్షల ద్వారా థైరాయిడ్ క్యాన్సర్‌ను నిర్ధారించడంతో పాటు వ్యాధి దశ, ఎంతవరకూ వ్యాపించిందనే విషయాలను తెలుసుకోవచ్చు.

# శరీర బరువు తగ్గటానికి తేనెను ఇలా ప్రయత్నించండి



హెల్త్ కాన్సెస్ అంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని అనుకుంటుంటారు. ఫిట్ అండ్ హెల్తీగా ఉండేందుకు అటు లైఫ్‌స్టైల్ ఇటు ఆహారం రెండూ ఆరోగ్యకరమైందిగా ఉండాలి. ప్రకృతిలో లభించే ఓ అద్భుతమైన పదార్థంతో ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు.

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే వివిధ రకాల పోషకాలు అవసరమౌతుంటాయి. అదే సమయంలో చెడు ఆహారపు అలవాట్లు, చెడు జీవనశైలి కారణంగా వివిధ రకాల అనారోగ్య సమస్యలు తలెత్తడం, స్థూలకాయం లేదా అధిక బరువు సమస్యలు బాధించడం ఉంటుంది. స్థూలకాయం లేదా అధిక బరువు సమస్య నుంచి విముక్తి పొందాలంటే ఫిట్ అండ్ హెల్తీగా ఉండాలి. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే అటు వ్యాయామం, ఇటు డైట్ రెండూ అవసరమే. దీనికోసం తేనె అద్భుతంగా ఉపయోగపడుతుందంటున్నారు.

మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపించేవి చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి మాత్రమే. వివిధ రకాల జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది. శరీరం అస్తవ్యస్థంగా మారుతుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచకపోవడం వల్ల డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే తేనెతో ఆరోగ్యపరంగా చాలా అద్భుతమైన ప్రయోజనాలున్నాయి. తేనెను చాలా రకాలుగా తీసుకోవచ్చు.

గోరువెచ్చని నీళ్లతో తేనె కలిపి తీసుకోవడం అత్యుత్తమ పద్ధతి. రోజూ ఉదయం పరగడుపున గోరు వెచ్చని నీళ్లలో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి తాగడం వల్ల ఎనర్జీ రావడమే కాకుండా స్థూలకాయం సమస్య తగ్గుతుంది. అయితే ఏదో వారమో రెండు వారాలో చేసి వదిలేస్తే సరిపోదు. కనీసం రెండు నెలలపాటు క్రమం తప్పకుండా చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి. దీనివల్ల శరీరం హైడ్రేటెడ్‌గా కూడా ఉంటుంది.

మజ్జిగలో తేనె కలుపుకుని తాగడం మరో విధానం. ఇది కూడా ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచేందుకు, చల్లగా ఉంచేందుకు మజ్జిగలో తేనె కలిపి తాగడం మంచి పద్ధతి. ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి చాలా లాభదాయకం. మజ్జిగలో తేనె కలుపుకుని తాగడం వల్ల జ్ఞాపకశక్తి సైతం పెరుగుతుంది. మనస్సు రిలాక్స్ అవుతుంది.

నిమ్మరసంలో తేనె కొద్దిగా కలుపుకుని తాగినా మంచి ఫలితాలుంటాయి. వేసవిలో ఇలా చేయడం మంచిది. శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. జీర్ణ సంబంధిత సమస్యలు కూడా పరిష్కారమౌతాయి. అయితే రోజూ ఉదయం పరగడుపున తీసుకోవల్సి ఉంటుంది. క్రమం తప్పకుండా తీసుకోవాలి. కనీసం 7-8 వారాలు ట్రై చేస్తేనే ఫలితం కన్పిస్తుంది. ఆ తరువాత కూడా కొనసాగించాలి.

# కొబ్బరి నీరు అందరికీ మంచిది కాదు, కొందరికి హాని కలిగించవచ్చు కూడా



సూపర్ ఫుడ్ కేటగిరీలో కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే కొబ్బరినీళ్లు తాగడం వల్ల కొంత మంది ఇబ్బంది పడుతున్నారు. కొబ్బరి నీళ్లలో కార్బోహైడ్రేట్లు మరియు పొటాషియం, సోడియం మరియు మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి మరియు ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ మెరుగు పరచడానికి ఇవి ఉపయోగపడతాయి. అయితే కొబ్బరి నీరు అందరికీ ఉపయోగపడదని కొందరు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. వెబ్ఎండీ ప్రకారం, రక్తపోటు లేదా పొటాషియం సమస్యలు ఉన్న వ్యక్తులు వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే కొబ్బరి నీరు త్రాగాలి.

**ఎలక్ట్రోలైట్ అసమతుల్యత:** అధిక పొటాషియంతో సమస్యలు ఉన్నవారు, కొబ్బరి నీరు తాగడం వల్ల వారి శరీరంలో ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఎలక్ట్రోలైట్స్ కంటే కొబ్బరి నీళ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే పొటాషియం స్థాయిలు వేగంగా పెరుగుతాయి. మరియు పక్షవాతం వచ్చే ప్రమాదం ఉండవచ్చు.

**రక్తపోటును తగ్గించవచ్చు:** కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. అటువంటి పరిస్థితిలో, తక్కువ రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే కొబ్బరి నీటిని తీసుకోవాలి.

**బరువు తగ్గాలని అనుకునేవారికి:** కొబ్బరి నీళ్లలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కొబ్బరి నీళ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో కేలరీలు పెరగడంతో పాటు మీ బరువు కూడా పెరుగుతుంది.

**సిస్టిక్ ఫైబ్రోసిస్:** సిస్టిక్ ఫైబ్రోసిస్ అనేది జన్యుపరమైన రుగ్మత, ఇది శరీరంలో ఉప్పు స్థాయిలను తగ్గిస్తుంది. కొబ్బరి నీళ్లలో సోడియం చాలా తక్కువగా ఉంటుంది మరియు పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది. సిస్టిక్ ఫైబ్రోసిస్‌లో ఉప్పు స్థాయిలను పెంచడానికి కొబ్బరి నీటిని తీసుకోకూడదు.

**మూత్రపిండాలపై ప్రభావం:** కొబ్బరి నీళ్లలో పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో, మీకు ఇప్పటికే ఏదైనా కిడ్నీ సమస్య లేదా వ్యాధి ఉన్నట్లయితే, మీ వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే కొబ్బరి నీటిని తినండి.

**సర్జరీ చేయించుకున్నవారికి:** మీరు శస్త్రచికిత్సను కలిగి ఉంటే లేదా చేయబోతున్నట్లయితే, శస్త్రచికిత్సకు ముందు లేదా తర్వాత మీ రక్తపోటును సమతుల్యంగా ఉంచడం చాలా ముఖ్యం. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. అందువల్ల, శస్త్రచి కిత్సకు ముందు లేదా తర్వాత కొబ్బరి నీటిని తీసుకోకండి.



# డయాబెటిస్ కంట్రోల్‌కు పాలలో ఈ పొడి వేసుకుని తాగండి

మన దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా మధుమేహం బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. మధుమేహం టైప్-1, టైప్-2 మధుమేహం రెండు రకాలు. రెండు రకాల మధుమేహం లక్షణాల గురించి మాట్లాడుతూ అవి దాదాపు ఒకే విధంగా ఉంటాయి. డిప్-1, టైప్-2 డయాబెటిస్‌లో రోగికి తరచుగా మూత్ర విసర్జన, తరచుగా దాహం, గాయాలు, అస్పష్టమైన దృష్టిని నయం చేయడానికి సమయం పడుతుంది. మధుమేహం అనేది ప్యాంక్రియాస్ తక్కువ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయడం లేదా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల సంభవించే జీవక్రియ రుగ్మత.

శరీరంలో ఇన్సులిన్ లోపం వల్ల మధుమేహం సమస్య వస్తుంది. ఇన్సులిన్ శరీరంలోని గ్లూకోజ్ స్థాయిని నియంత్రిస్తుంది. అయితే టైప్ 2 డయాబెటిస్‌లో ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది కానీ తక్కువ చేస్తుంది. ఇన్సులిన్ అనేది జీర్ణ గ్రంధి ద్వారా ఉత్పత్తి చేయబడిన హార్మోన్. ఇది ఆహారాన్ని శక్తిగా మారుస్తుంది. ఇన్సులిన్ తక్కువ ఉత్పత్తి రక్తంలో గ్లూకోజ్ మొత్తాన్ని పెంచుతుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడానికి మందులు తీసుకోవడం ఒత్తిడికి దూరంగా ఉండటం ఆహారాన్ని నియంత్రించడం అవసరం. అయితే తద్వారా రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. షుగర్ సమస్య ఉంటే దాన్ని అదుపు చేయడం కష్టంగా మారుతుంది. అయితే రోజూ కొంత సేపు నడవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. ఆహారం తిన్న తర్వాత 5 నిమిషాలు నడిస్తే మధుమేహం అదుపులో ఉంటుంది.

టిట్-2 మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా ఉంది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 5 నుంచి 10 శాతం మంది రోగులు మాత్రమే టైప్ 1 డయాబెటిస్‌తో బాధపడుతున్నారు.

మీరు రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్ చేసుకోవాలని అనుకుంటే ముందుగా ఆహారంపై కంట్రోల్ ఉండాలి. శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. కొన్ని ఎఫెక్టివ్ హోమ్ రెమెడీస్‌ని తీసుకోవాలి. దేశీ వంటకాల ద్వారా మన వంటగదిలో ఉండే మసాలా దినుసులను సూచిస్తాం. ఇవి రక్తంలో చక్కెరను వేగంగా నియంత్రించడంలో ప్రభావ వంతంగా ఉంటాయని రుజువు అయ్యింది. చక్కెరను నియంత్రించడానికి, పాలతో దాల్చిన చెక్కను తీసుకోండి. దాల్చిన చెక్క చక్కెరను వేగంగా నియంత్రించే మసాలా అని చెప్పవచ్చు. దాల్చిన చెక్క, పాలు తీసుకోవడం వల్ల చక్కెర ఎలా నియంత్రిస్తుందో తెలుసుకుందాం.

**దాల్చిన చెక్క చక్కెరను ఎలా నియంత్రిస్తుంది?**

ఆయుర్వేదం ప్రకారం, దాల్చినచెక్క చక్కెరను నియంత్రించడంలో చాలా ప్రభావవంతమైన మసాలా. యాంటీ-ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్న ఈ మసాలా షుగర్‌ను నియంత్రించడంలో ప్రభావవంతమైన పోషకాలతో నిండి ఉంది. కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, బీటా కెరోటిన్, ఆల్ఫా కెరోటిన్, లైకోపీన్, విటమిన్లు ఈ మసాలాలో పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.

దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్లలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు దాల్చిన చెక్కను పాలతో కలిపి తీసుకుంటే సహజంగా ఇన్సులిన్ ఉత్పత్తి అయి రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

**దాల్చిన చెక్క పాలను ఎలా తయారు చేయాలి:**

మీరు చక్కెరను నియంత్రించడానికి దాల్చినచెక్క పాలు తయారు చేయాలనుకుంటే ముందుగా ఒక పాన్లో ఒక గ్లాసు పాలు వేసి రెండు చెంచాల దాల్చిన చెక్క పొడిని వేసి కొంత సేపు మరిగించాలి. పాలను 5-7 నిముషాలు బాగా మరిగిన తర్వాత వడకట్టి తాగాలి. ఈ పాలలో చక్కెర వేయకూడదు. పాలు గోరువెచ్చగా ఉన్నప్పుడే తీసుకుంటే మంచిది.

# కంప్యూటర్ టైపింగ్‌తో వేళ్లు నొప్పులా?



ప్రస్తుతం శ్రమకు అర్థం మారిపోతోంది. ఒకప్పుడు విపరీతంగా శ్రామిక శ్రమ చేసేవారు. కానీ ఇప్పుడు పని తీరు మారుతోంది. కంప్యూటర్ల ముందు కూర్చుని పని చేసే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే ఏసీలు, హాయిగా కూర్చొని పని చేయొచ్చు ఏముంది అనేవారు కూడా ఉంటారు. అయితే కంప్యూటర్‌ల ముందు గంటల కొద్ది కూర్చొవడం వల్ల వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వీటిలో ఒకటి వేళ్ల నొప్పులు. గంటల తరబడి టైపింగ్ చేసే వాళ్లకి వేళ్ళు నొప్పులు పుడుతుంటాయి. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని సింపుల్ ఎక్సర్‌సైజ్‌లు ఫాలో అయితే సరిపోతుంది. ఎక్కువ సేపు టైపింగ్ చేసే వారికి సాఫ్ట్ బాల్‌ను నొక్కడం ద్వారా రిలీఫ్ ఉంటుంది. బాల్‌ను పది సెకన్ల పాటు నొక్కి అలాగే ఉంచాలి. కనీసం 10 నుంచి 13 సార్లు ఇలా చేస్తే వేళ్ల నొప్పులు తగ్గుతాయి.

సహజంగా కంప్యూటర్‌ల ముందు కూర్చునే వారు అదే పనిగా వర్క్ చేస్తుంటారు. అలా కాకుండా కొద్ది సమయం బ్రేక్ ఇస్తుండాలి. ఇలా బ్రేక్ సమయంలో చేతి పిడికిలిని తెరిచి వేళ్లను వీలైనంత వరకు సాగదీయాలి. మళ్లీ పిడికిలిని మూయాలి. ఇలా రిపీట్‌గా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

అప్పుడప్పుడు చేతులను ముందుకు చాచి మణికట్టును చుట్టూ తిప్పాలి. క్లాక్ వైజ్ డైరెక్షన్‌లో, యాంటీ క్లాక్ వైజ్ డైరెక్షన్‌లో పిడి కిలి బిగించి మణికట్టును తిప్పాలి. ఇలా చేయ డం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

రెండు చేతుల వేళ్లను ఒకదాంట్లో ఒకటి పెట్టి గట్టిగా ప్రెస్ చేయండి. ఇలా 4 నుంచి 5 సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది. వేళ్ల నొప్పులు తగ్గుతుంది.

చేతి వేళ్లను అప్పుడప్పుడు కదిలించాలి. ఒకే శైలిలో గంటల తరబడి టైపింగ్ చేస్తే వేళ్లలో నరాలు పట్టుకున్నట్లై నొప్పి వస్తుంది. కాబట్టి కొంచెం గ్యాప్ ఇస్తూ చేతి వేళ్లను ఆడిస్తుండాలి.

# పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలి



**విజయనగరం:** జిల్లాలో పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ముందుగా ఇఆర్‌ఓ స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలను నిర్వహించి, వారి అభిప్రాయాలను తెలుసుకొని తుది జాబితాను తయారు చేయాలన్నారు. కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి, ఉన్న వాటిని రద్దు చేయడానికి అవకాశం లేదని, కేవలం ఒకే ప్రాంగణంలో ఉండి వేరొక భవనంలోకి మార్చడానికి మాత్రమే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ తన ఛాంబర్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ఖరారు, ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై చర్చించారు. ఎన్నికల ప్రచారానికి మైనర్ బాలబాలికలను ఎట్టి పరిస్థితిలోనూ వినియోగించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలను ఖరారు చేసి, జాబితాను మార్చి 5వ తేదీలోగా పంపించాలని ఆదేశించారు. జిల్లా ఓటర్ల జాబితాలో పెద్దగా మార్పులు లేవని అన్నారు. ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ముమ్మరం చేస్తామన్నారు. దీనికోసం త్వరలో స్వీప్ ప్రణాళికను వెల్లడిస్తామని, స్కిట్‌లను, షార్ట్ ఫిల్ములను రూపొందిస్తామని చెప్పారు. ముఖ్యంగా యువ ఓటర్లపై దృష్టి పెట్టి చైతన్యవంతం చేస్తామన్నారు. సున్నిత ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, అక్కడి ప్రజల్లో ధైర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. లక్ష్మీపురం, మల్యాడ, ముంజేరు తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. వివి ప్యాట్‌ల పనితీరుపైనా ఓటర్లకు వివరించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, కుటుంబరావు, సోములు, ఇఆర్‌ఓలు, ఎన్నికల డిటిలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# వెలగపూడి లాంటి ఆర్ ఎం పి డాక్టర్లు,ఎంవీవీ లాంటి మంత్రగాళ్ల వల్ల జబ్బు నయం కాదు : జగన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి బుధవారం ఇసుకతోట గ్రామంలో పర్యటించారు. ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడుతూ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఒక ఆర్ఎంపి డాక్టర్ లాంటి వారని, వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ మాంత్రికుడి లాంటి వారని ఇద్దరి వల్ల సమస్య అంత తొందరగా పరిస్కారం కాదని ఆయన ఎద్దేవా చేసారు. 2009 నుండి శాసనసభ్యుడిగా గెలుస్తూ వస్తున్నా ఇప్పటి వరకు నియోజకవర్గం సమస్యలు అలానే ఉన్నాయని, కనీసం మౌలిక సమస్యలు కూడ పరిస్కారం కాలేదని, వర్షం వస్తే ఎంవిపి ఇప్పటికి మునిగిపోతుందని, నియోజకవర్గ పరిధిలో సింహాచల భూ సమస్యలు పరిస్కారం కాలేదు, ఇలా అనేక సమస్యలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయిస్తే రైల్వేజోన్ పనులు ప్రారంభిస్తామని కేంద్రం చెబుతున్నా రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం చేసుకొని రైల్వేజోన్ పనులు మొదలు పెట్టించడంలో విఫలమయారని, పార్లమెంట్‌లో గట్టిగా మాట్లాడి ఉంటే స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల ఆత్మగౌరవం అని దేశమంతా తెలిసేదని, కేంద్రం వెనక్కి తగ్గేదని విద్యావంతులనో, ప్రజా సమస్యలు తెలిసిన వారినో ఎన్నుకుంటే న్యాయం జరిగి ఉండేదని మళ్లీ వీరినే ఎన్నుకుంటే మనం ఎప్పటికి వెనకబడే ఉంటాం అని జగన్ మురారి అన్నారు. వచ్చే ఎన్నికలలో తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విద్యావంతురాలిని నిలబెడతాం అని ఓట్లు వేసి గెలిపిస్తే 5 సంవత్సరాలలో ప్రజలు అభివృద్ధి చూస్తారని జగన్ మురారి అన్నారు.

# సీఎం జగన్ సంక్షేమ పథకాలతో గడపగడపకు మేలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 45వరోజు బుధవారం సింహాద్రిపురం, వెంకోజీ పాలెం, ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య గిరిబాబుతో కలిసి పాదయాత్ర నిర్వహించామని, కొండ ప్రాంతాలకు సైతం ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు.

ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 45రోజుల నుండి ప్రజాసమస్యలు తెలుసుకొనందుకు పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ఈరోజు ప్రతి గడపగడపకు వెళ్లి పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను అడగగా మాకు ఏ విధమైన సమస్యలు లేవని మరల ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించే దిశగా సమిష్టిగా ఆయనకే మద్దతు పలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు. కార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# సంత కొనసాగించాలి



**మద్దిలపాలెం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలో గల 22 వార్డు పిఠాపురం కాలనీ సంత కొనసాగించాలి అని సిటు జిల్లా కార్యదర్శి వి. కృష్ణా రావు కోరారు. పిఠాపురం కాలనీ సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు 2014లో చిరు వ్యాపారులకు రక్షణ కోసం ఉత్తర్వులు జారీ చేసింది అని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులకు నగరంలో హాకర్స్ జోన్ ఏర్పాటు చేయాలి. కేంద్రం చట్టం కూడా చేసింది అన్నారు. వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఇక్కడి సంత తొలగించాలి అనడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యాపారుల పొట్ట కొట్టద్దు అని కోరారు. మద్దిలపాలెం, చిన వాల్తేరు, కంచర పాలెం, గోపాలపట్నం ప్రాంతాల్లో కూడా సంతలు జరుగుతున్నాయి అని గుర్తు చేశారు. వారంలో ఒక రోజు మూడు గంటలు మాత్రమే జరుగుతుంది. శుక్రవారం కళాభారతి వద్ద ధర్నా చేస్తాము అని చెప్పారు. సంతలో వ్యాపారుల వద్ద రూ.30 ఆశీలు వసూలు చేస్తున్నారు అని గుర్తు చేశారు.

మీడియా సమావేశంలో సిటు నాయకులు అప్పారావు, కే.కుమారీ, ఎం.భుజంగ రావు, ఎస్.కే. మస్తాన్, కే.మల్లేష్, ఎం.శ్రీనివాస పాల్గొన్నారు.

# 'ఛలో ఢిల్లీ' మార్చ్‌ను పునఃప్రారంభించిన రైతులు



పంటలకు కనీస మద్దతు ధరకు (ఎంఎస్పీ) చట్టబద్ధతతో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలంటూ దేశ రాజధాని దిశగా రైతులు 'ఛలో ఢిల్లీ మార్చ్'ను పునఃప్రారంభించారు. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా పరిమిత పంటలను 5 ఏళ్లపాటు కొనుగోలు చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తిరస్కరించిన రైతులు ముందుగా ప్రకటించినట్లుగా బుధవారం ఉదయం నిరసన మొదలుపెట్టారు. దీంతో ఢిల్లీ చుట్టూ పోలీసులు భద్రత పెంచారు. ఢిల్లీకి వచ్చే ప్రధాన మార్గాలైన ఘాజీపూర్, టిక్రి, నోయిడా, సింగుతో పాటు కీలకమైన సరిహద్దు క్రాసింగ్‌ల వద్ద మెటల్, సిమెంట్ బారికేడ్లను ఏర్పాటు చేశారు. మరోవైపు ఢిల్లీలో 144 సెక్షన్ అమల్లో ఉంది. నెల రోజుల పాటు ఇది అమల్లో ఉంటుంది. ఇప్పటికే బహిరంగ సభలపై కూడా నిషేధం విధించిన విషయం తెలిసిందే.

అయితే తమ పాదయాత్ర శాంతియుతంగా కొనసాగుతుందని రైతులు చెబుతున్నారు. తమపై బలప్రయోగం చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలనుకుంటున్నామని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. కాగా నిరసనకు వచ్చిన రైతులు చాలా రోజులపాటు నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఆహార సామగ్రిని కూడా వారి వెంట తెచ్చుకోవడం గమనార్హం. కాగా పప్పు ధాన్యాలు, మొక్కజొన్నలతో పాటు పత్తి పంటను కనీస మద్దతు ధరతో ఐదేళ్లపాటు కొనుగోలు చేస్తామంటూ కేంద్రం చేసిన ప్రతిపాదనను రైతులు తిరస్కరించారు. కొన్ని పంటలను మాత్రమే కొనుగోలు చేస్తే ఎలాగని, మిగతా పంటలు పండించే రైతుల పరిస్థితి ఎలా అని ప్రశ్నించారు. మొత్తం 23 వాణిజ్య పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఎంఎస్‌పీకి చట్టబద్ధత, చట్టపరమైన హామీల అమలు, రైతు రుణ మాఫీలు, విద్యుత్ ఛార్జీల తగ్గింపు, రైతులపై కేసుల ఎత్తివేత సహా పలు డిమాండ్లను రైతులు ప్రభుత్వం ముందు ఉంచారు.

# డా॥ సరస్వతి దేవి సేవలు ఆదర్శనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానసిక వికలాంగులను సమాజానికి ఉపయోగకరమైన సహాయకులుగా మార్చడానికి లెబెన్‌షిల్ఫె ఇండియా వ్యవస్థాపకురాలు దివంగత డాక్టర్ తల్లాప్రగడ సరస్వతీ దేవి చేసిన కృషి అసమాన్యమైనదని రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్ కిషోర్ కుమార్ అన్నారు. సరస్వతీ దేవి 81వ జయంతి సందర్భంగా లెబెన్‌షిల్ఫ్ సంస్థ గత మూడు రోజులుగా పలు కార్యక్రమాలు నిర్వహించింది. సోమవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, వృత్తి నైపుణ్యాలపై పోటీలు, మంగళవారం విద్యార్థులకు ప్రేరణ కలిగించే ఆటలు, బుధవారం పాటలు, మ్యూజిక్, డాన్స్ పోటీలు నిర్వహించారు. బుధవారం సంస్థ ప్రాంగణంలో వ్యవస్థాపకురాలు డాక్టర్ సరస్వతీ దేవి విగ్రహానికి అతిధులు, కమిటీ సభ్యులు, సంస్థ సిబ్బంది పూలమాలలు వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్ కిషోర్ కుమార్ చేతుల మీదుగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. డైరెక్టర్ లక్ష్మి సూర్య శ్రీ, రోటేరియన్లు పి. నాగ రాజు, బి.బ్రహ్మానందం, సిహెచ్. వెంకట రావు, బి. శంకర్ రావు, పీకె జోస్, జీకే మూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొని సరస్వతీ దేవి మేధోపరమైన వైకల్యాలున్న వ్యక్తులకు చేసిన సేవలను కొనియాడారు.

# మహిళలు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో అత్యంత సాధారణంగా వచ్చే వ్యాధులలో రొమ్ము క్యాన్సర్ ఒకటని దానిని ముందుగా గుర్తించి చికిత్స ద్వారా నివారించవచ్చని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ మహిళా ఉద్యోగుల కొరకు రోటరీ క్లబ్, లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ అధ్వర్యంలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రతి మహిళ కుటుంబానికి శ్రీరామరక్ష లాంటివారని, వారు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకొవాలన్నారు. ఇటీవల జరిగిన అధ్యయనం ప్రకారం భారతీయ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గణనీయంగా పెరుగుతుందని ప్రతి లక్ష మందిలో 13 మంది మహిళలు రొమ్ము క్యాన్సర్ భారిని పడి మరణిస్తున్నారని, రొమ్ము క్యాన్సర్ లక్షణాలను గుర్తించి, వాటిపై అవగాహన కలిగియుండాలని, స్వయ రొమ్ము పరీక్ష చేయడం క్షమరాహిత్యం ఉన్నట్లయితే వెంటనే వైద్యుని సంప్రదించాలని, ముఖ్యంగా 30 సంవత్సరాల పైబడిన వారిలో ఈ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. స్వయ పరీక్షల ద్వారా చిన్నచిన్న గడ్డలను గుర్తించి తగిన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం డాక్టర్‌ను సంప్రదించి వైద్య పరీక్షలు చేసుకోవడం ద్వారా వ్యాధిని నివారించే మార్గం వీలవుతుందన్నారు.

నేడు జివిఎంసి ప్రధాన కార్యలయంలో రోటరీ క్లబ్ అధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ పరీక్షల్లో 30 మంది జీవీఎంసీ మహిళా ఉద్యోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఆమె తెలిపారు. అంతేకాకుండా రోటరీ క్లబ్ అధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయడం జరుగుతుందని, అందుకు జీవీఎంసీ మహిళా ఉద్యోగులు ఎటువంటి బిడియం భయం లేకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ డా.సుమన్, ప్రెసిడెంట్ డి.ఎం.రావు, మెడికల్ ఆఫీసర్ డా॥సరస్వతిభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల వికాస ఫౌండేషన్ 25న పిల్లల విద్యపై చర్చ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 25న ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు డాక్టర్ ఎల్‌బి కాలేజ్ ఆవరణలో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్లో బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మన పిల్లల విద్య ఎలా ఉండాలి అను అంశంపై తల్లి దండ్రులు - టీచర్స్‌తో చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.ఎస్. అధికారి మరియు విద్యారంగ పరిశోధక నిపుణులు ఈదర రవికిరణ్ వక్తగా సమన్వయం చేస్తారు. చర్చా అంశాలు - నేటి technolgy యుగంలో పిల్లలకు కావలసిన నైపుణ్యాలు ప్రస్తుత విద్య భవిష్యత్తు అవసరాలకు సరిపోతుందా మరియు రెగ్యులర్ స్కూళ్లకు ప్రత్యామ్యాయాలు సాధక బాధకాలు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినతి. పేర్ల నమోదుకు నరవ ప్రకాశ రావును సెల్: 9032477463లో సంప్రదించగలరు.

# వై.ఎస్.ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫాతో 83 జంటలకు రూ.78.75 లక్షలు




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మంచి సంకల్పంతో అడుగులు వేసిన పథకం లబ్దిదారులకు ఉపయోగకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. యస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. కళ్యాణమస్తు, ముస్లిం, మైనార్టీ ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. షాదీ తోఫాలను తల్లుల బ్యాంకు ఖాతాలో వీడియో కాన్ఫరెన్స్‌లో డిబిటి ద్వారా మంగళవారం ముఖ్యమంత్రి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అక్టోబర్ - డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న రాష్ట్రంలోని అర్హులైన 10,132 మంది లబ్ధిదారులకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 78.53 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. బాల్య వివాహాల నివారణ, పిల్లల చదువులను ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

జిల్లా నుండి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్న 83 జంటలకు రూ. 78.75 లక్షలు జమచేయడం జరిగిందన్నారు. అందులో నియోజక వర్గాల వారీగా చూసుకుంటే అరకు వ్యాలీ నియోజకవర్గంలో 32 జంటలకు రూ.32.50 లక్షలు, పాడేరు నియోజకవర్గంలో 20 జంటలకు రూ.18.85 లక్షలు, రంపచోడవరం నియోజకవర్గంలో 31 జంటలకు రూ.27.40 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. మహిళలకు 18 సంవత్సరాలు, పురుషలకు 21 సంవత్సరాలు వయసు నిండిన తరువాతనే వివాహం చేయాలనీ కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ప్రతి వివాహితులు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత కావాలని ఆమె కోరారు. ఇలాంటి నియమాలు వలన బాల్య వివాహాలు నివారించేందుకు అవకాశం ఉండటమే కాకుండా, చదువు పై ఉన్న ప్రాధాన్యత తగ్గకుండా ఉండేందుకు ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ పథకాలు ప్రవేశ పెట్టినట్లు కలెక్టర్ వివరించారు.

స్థానిక శాశన సభ్యురాలు కే. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు వారికి అండగా నిలుస్తూ ఎస్. సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. కళ్యాణమస్తు, ముస్లిం, మైనార్టీ ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. షాదీ తోఫా ద్వారా వారి తల్లుల బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహాన్ని జమ చేసినట్లు వివరించారు. తల్లిదండ్రులకు భారం కాకుండా ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నూతన వధూ వరులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఎ పి.డి వి.మురళి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. జనార్ధన రావు, కళ్యాణమస్తు కోఆర్డినేటర్ ఎస్. జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ సారధి లెనిన్ జీవితాన్ని అధ్యయనం చేయండి

## మార్కిస్టు పత్రిక సంపాదకులు ఎస్.వెంకటరావు పిలుపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రష్యా విప్లవ సారధి వి.ఐ లెనిన్ జీవితాన్ని అధ్యయనం చేస్తే ప్రస్తుత భారతదేశ దోపిడీ వ్యవస్థపై ఉద్యమాలు ఎలా చేపట్టాలో అర్థం అవుతుందని పార్టీ కార్యకర్తలకు మార్క్సిస్టు పత్రిక సంపాదకులు ఎస్.వెంకటరావు పిలుపునిచ్చారు.

నేడు ప్రపంచవ్యాప్తంగా మార్క్స్, ఏంగెల్స్ రచించిన కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక పుస్తకం విడుదల చేసిన రోజు. దీనిని రెడ్ బుక్ డే ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 21న జరుపుతున్నందున మద్దిలపాలెం పిఠాపురంకాలనీలో ఉన్న సిపిఎం జిల్లా కార్యాలయంలో రెడ్‌బుక్‌డే జరిపారు. ఈ సభకు ప్రజాశక్తి పత్రిక విశాఖ ఎడిషన్ పూర్వ మేనేజర్ ఎస్.సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రష్యా విప్లవ సారధి లెనిన్ శత వర్ధంతి పురస్కరించుకొని ఈ ఏడాది అంతటా లెనిన్ జీవితాన్ని అధ్యయనం చేయాలన్నారు. ముఖ్య వక్తగా వెంకటరావు పాల్గొని మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తి పరిపాలన కూల్చి కార్మిక రాజ్యం స్థాపించడానికి లెనిన్ కృషి అమోఘమన్నారు. కారల్ మార్క్స్, ఏంగేల్స్ రచించిన సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి నాణ్యతకలిగిన కమ్యూనిస్టు పార్టీని నిర్మించి రష్యాలో 1917లో విప్లవానికి లెనిన్ నాయకత్వం వహించారన్నారు. తన 17వ ఏట నుండే రష్యాను అధ్యయనం చేయడం విప్లవానికి కావాల్సిన ఏర్పాటు చేసారని గుర్తుచేసారు. ఆయన విప్లవానికి ప్రజలను, కార్మికులను, కర్షకులను సిద్ధం చేయడానికి ఒక పత్రిక ప్రారంభించాడన్నారు. ఆ పత్రిక నడపటానికి అనేక ఆటుపోటులను ఎదుర్కొన్నాడన్నారు. తన 31 ఏళ్ళ జీవితంలో రష్యాలో కంటే ఇతర దేశాల్లో రహస్యంగా జీవిస్తూ రష్యా పరిస్థితులను అధ్యయనం చేసి పత్రిక ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ విప్లవానికి నాయకత్వం వహించడానికి కావాల్సిన పార్టీ నిర్మాణం చేపట్టడంలో ఆయనకు ఆయనే చాటి అని కొనియాడారు. భారతదేశంలో మతోన్మాద, కార్పొరేట్ల కలయకతో మోడీ ప్రభుత్వం నడుస్తుందోని, దేశ సంపదను కొల్లగొట్టడంతో పాటు ప్రజలను దోపిడీ చేస్తున్నారన్నారు. ఈ దోపిడీ వ్యవస్థను కూల్చేందుకు విప్లవకర పార్టీగా సిపిఎం కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి.వి.ఎన్. చలపతి, రమాదేవి, వి.కృష్ణారావు, ఎం.వి. త్రినాధరావు, జి.వి.రమణ, కె.కుమారి, ఎం.చంటి, ఎస్.అజయ్, జి.రాము, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొని లెనిన్ జీవితం కృషి అనే పుస్తకాన్ని పఠించారు.

# జిల్లాలో 604 జంటలకు మూడు కోట్ల 57 లక్షల కళ్యాణమస్తు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, షాదీ తోఫా క్రింద 604 జంటలకు రూ.3కోట్ల 57 లక్షల 20 వేలు జమ చేసినట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. కలెక్టరు మాట్లాడుతూ కొత్తగా వివాహం చేసుకున్న వారిలో అర్హులైన వారందరూ కళ్యాణమస్తు, షాదీ తోఫా కొరకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో బిసి-ఎకు చెందిన 74 జంటలకు రూ.37 లక్షల 50 వేలు, బిసి-బి కి చెందిన 51 జంటలకు రూ.28 లక్షల 75 వేలు, బిసి-డికు చెందిన 406 జంటలకు రూ.2కోట్ల, 14లక్షల 75 వేలు, బి.సి.ఈ కి చెందిన మూడు జంటలకు రూ.3 లక్షలు, ఓసికి చెందిన ఒక జంటకు రూ.1లక్షా 50 వేలు, ఎస్.సి.కి చెందిన 63 జంటలకు రూ.64 లక్షల 90 వేలు, ఎస్.టి.కి చెందిన 6 జంటలకు రూ.6లక్షల 80 వేలు వారి ఖాతాలలో జమచేసినట్టు తెలిపారు. అనకాపల్లి జెడ్.పి.టి.సి. బి.వరాహ సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల పేద ప్రజలకు పెద్ద కొడుకుగా వారి ఆర్థిక సమస్యలను తీర్చడమే ధ్యేయంగా సుపరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. అమ్మఒడి, పింఛన్లు, ఆసరా మొదలైన కార్యక్రమాలను ప్రవేశపెట్టి అన్ని కుటుంబాలను ఆదుకుంటున్నారని చెప్పారు. పేదలైన ఎస్.సి., ఎస్.టి., బి.సి. కుటుంబాలలో ఆడపిల్లల పెళ్ళికి ధన సహాయం చేస్తూ ఆదుకుంటున్నారని ఆమె తెలిపారు. అంతకు ముందు తాడేపిల్లి క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గన్న కార్యక్రమాన్ని అందరూ తిలకించారు. తరువాత జిల్లా కలెక్టరు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ పి.డి. శచీదేవి, ఎపిడి డైజీ, బి.సి. సంక్షేమ శాఖ ఏ.డి. అజయ్ బాబు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువ జంటలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని "తెలుగుదండు" ఆధ్వర్యంలో "తెలుగుతల్లికి నీరాజనం" వేడుకలు నిర్వహించారు. బుధవారం మద్దిలపాలెం కూడలి, తెలుగుతల్లి విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొని తెలుగుతల్లికి పుష్పాభిషేకం చేశారు. కార్యక్రమంలో వండర్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొని పద్యధారణతో అలరించారు.

కార్యక్రమంలో తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మాతృభాషాభిమానులందరూ ఫిబ్రవరి 21ని ప్రపంచ మాతృభాషలు వర్థిల్లాలని పండుగగా నిర్వహించుకొంటారని, ఈ సంప్రదాయం యునెస్కో వారి నిర్ణయం మేరకు 2000 సంవత్సరం నుంచి జరుగుతోందని చెప్పారు.

సూరి కార్యక్రమ మూలాన్ని వివరిస్తూ 1956లో తూర్పు పాకిస్థాన్‌గా ఉన్న బంగ్లాదేశ్‌లో అధికార భాషగా ఉర్దూను రుద్దితే బెంగాలీలు వారి మాతృభాష కోసం పోరాటం చేశారని, ఆ పోరాటంలో కొందరు యువకులు ప్రాణత్యాగం చేశారని, ఆ వీరుల స్మృతిగా, నివాళిగా నేడు కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు.

ప్రపంచమంతా మాతృభాషలను కాపాడుకోవడం కోసం ప్రాణాలను త్యాగం చేస్తుంటే తెలుగువారు మాత్రం రాజకీయ నాయకుల స్వార్థం కోసం అమ్మ భాషను త్యాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంగ్ల భాషకు మనం వ్యతిరేకం కాదని, అమ్మభాషను మింగేసే పెత్తనం అన్య భాషకు ఇవ్వకూడదని, మన బిడ్డలు ఎన్ని భాషల్లో ప్రావీణ్యం సంపాదించినా వాటికి పునాది మాతృభాష కావాలని, మన చరిత్ర, మన సంస్కృతి, మన పెద్దల నడత, మన మట్టి మూలాలు మాతృభాషలోనే ఉన్నాయని, మన చిన్నారులకు మాతృభాషను దూరం చేయవద్దనీ తల్లిదండ్రులను వేడుకొన్నారు. ఇప్పటికైనా మన పాలకులు కళ్ళు తెరచి, వారి మూర్ఖపు చర్యలకు స్వస్తి చెప్పి తెలుగుభాషను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో పురప్రముఖులు ఏవియార్ మూర్తి, రాజమన్నార్, ఆడారి కిశోర్ కుమార్, ఆచార్య ప్రసాద్, జనజాగరణ వాసు, మహిళామణులు హేమా, గజల్ గాయని మళ్ళా జ్యోతిర్మయి, పంతుల లలిత, ఉండవల్లి సుజాత, సాహితీవేత్తలు శేఖరమంత్రి ప్రభాకర్, చిన సూర్యనారాయణ, నాగుల శ్రీనివాస్, సత్యనారాయణ, కళాకారులు బాదంగీర్ సాయి, కవిదాసు, తెలుగుదండు సారథులు శ్రీధర్, తన్మయి శేఖర్, ఆచార్య సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పై దాడులను ఖండిస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ధర్నా




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పత్రికా కార్యాలయాలు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఫెడరేషన్ బుధవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడండి. మీడియా పై దాడులను అరికట్టండి అంటూ పాత్రికేయులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికలను అధికార పార్టీ వర్గాలు టార్గెట్ చేసుకుని వరుస దాడులకు పాల్పడుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తుండడం విచిత్రంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కాని, మంత్రులు కాని ఈ దాడులను ఖండించకపోవడం చూస్తుంటే అధికార పార్టీ తెర వెనుక ఉండి ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు. మీడియా పై దాడులు ఆపకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో చిన్ని కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి. కొండలరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు పి. నాగ శ్రీను, పి. రామారావు, సీనియర్ పాత్రికేయులు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఎస్‌కె.చాంద్‌బాషా, తిమ్మాపాత్రుని రమేష్, సీనియర్ పాత్రికేయులు కాండ్రేగుల మోహన్ బాబు, కే. చంద్రశేఖర్, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు గంటా శ్రీనివాస్, మొల్లేటి గంగాధర, నటరాజ్, శశి, జగదీష్, గణేష్, నానాజీ, షణ్ముఖ లక్ష్మణ్, గోపాల్, అప్పారావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు, తల్లులకు పౌష్ఠికాహారం ప్రణాళికాయుతంగా అందించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, తల్లులకు అందించే పౌష్ఠికాహార సరఫరా ప్రణాళికాయుతంగా జరగాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై సోమవారం ఆయన జిల్లాలోని సి.డి.పి.వోలు, పి.హెచ్.సి.ల డాక్టర్లు, మండల విద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పౌష్ఠికాహారంతో పాటు పళ్ళు పాలు తృణధాన్యాలను ఎక్కువగా వాడేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు, సచివాలయాలు, అంగన్ వాడీ కేంద్రాల పరిధిలో రక్తహీనత గలవారిని గుర్తించి తగిన పౌష్ఠికాహారం, మందులు వాడేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను గూర్చి అరగన్వాడీ కేంద్రాలు, మండలాలు, పాఠశాలల వారిగా బాలలలో ఇంకా గర్భిణులలో గుర్తించిన అనారోగ్యాలు, రక్తహీనతల గురించి సమీక్షించారు. కొన్ని మండలాలు, ప్రాంతాలలో తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించి తగిన విధంగా పౌష్ఠికాహారం, మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో కొంతమందికి మాత్రమే రక్తహీనత కలగడానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా పూర్తి అవగాహన కలిగించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బిస్మరణ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా విద్యాధికారి మహలక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమాధికారి అనంతలక్ష్మి, జిల్లాలోని సి.డి.పీ.వో.లు, మండల విద్యాధికారులు, పి.హెచ్.సి.ల డాక్టర్లు పాల్గొన్నారు.

# ఇప్పటికే రూ.600 కోట్లు పెనాల్టీ కట్టారు




పన్నులను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం శాశ్వత ఖాతా సంఖ్య (పాన్)ని ఆధార్‌తో లింక్ చేయడాన్ని తప్పనిసరి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆధార్‌ను పాన్‌తో లింక్ చేయడంతో పాటు, పాన్ అప్లికేషన్‌లు, పన్ను రిటర్న్‌లలో ఆధార్‌ను లింక్ చేయడం అవసరం. ఈ సమయంలో ఎన్నారైలు చాలా మంది ఈ విషయంలో నిర్లక్ష్యం వహించారని తెలుస్తుంది.

అవును. ఆధార్‌తో పాన్‌ను గడువులోగా లింక్ చేయకపోతే, పాన్ కార్డ్ పని చేయడం ఆగిపోతుంది. ఫలితంగా ఎలాంటి పన్ను రిటర్న్ చేయలేరు. అవి లింక్ చేయకుంటే మీరు మరింత పన్ను చెల్లించాల్సి రావచ్చు. వాస్తవానికి ఆధార్-పాన్‌లను లింక్ చేయడానికి ప్రభుత్వం అదనపు సమయం ఇచ్చింది. కానీ ఎన్నారైలతో సహా చాలా మంది ఇప్పటికీ దీన్ని చేయలేదని తెలుస్తుంది.

ఈ క్రమంలో ఇచ్చిన గడువు లోపు ఆధార్ - పాన్ లింక్ చేయని వినియోగదారుల నుంచి కేంద్రం పెనాల్టీల రూపంలో భారీ మొత్తంలో వసులూ చేసింది. ఇందులో భాగా ఆ మొత్తం సుమారు రూ. 600 కోట్లు అని ప్రకటించింది. అయినప్పటికీ ఆధార్ - పాన్ లింక్ చేయని వారు 11.48 కోట్ల మంది ఉన్నారని కేంద్రం తెలిపింది.

ఉచితంగా ఆధార్ - పాన్ లింక్ చేసుకునేందుకు జూన్ 30 - 2023కి చివరి తేదీగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ గడువు తేదీ ముగిసిన తర్వాత ఎవరైతే ఆధార్ - పాన్ లింక్ చేయాలనుకుంటారో వాళ్లు తప్పని సరిగా అదనపు రుసుము కింద రూ.1000 చెల్లించి అప్ డేట్ చేసుకోవచ్చు.

ఆదాయపు పన్ను చట్టం - 1961 ప్రకారం పాన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్ నంబర్ తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాన్ - ఆధార్ గడువు తేదీ గతేడాది 2023, జూన్ 30తోనే ముగిసింది. అయితే, ఇప్పటికీ ఆధార్ - పాన్ అనుసంధానం చేసుకోవచ్చు. అయితే, రూ.1000 పెనాల్టీ చెల్లించి అధికారులకు ఈ వివరాలు వెల్లడిస్తే 30 రోజుల్లోగా పాన్ కార్డును పునరుద్ధరిస్తారని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీడీటీ పేర్కొంది.

# క్రీడలలో మరిన్ని విజయాలు సాధించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాకు మరిన్ని బహుమతులను సాధించాలని ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో విజయం సాధించిన ఖోఖో, కబడీ జట్లును జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి అభినందించారు. ఆమె ఛాంబర్‌లో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎల్.వి.రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన తుమ్మపాల-2 ఖోఖో జట్టు, రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం పొందిన సాలపువాని పాలెం కబడి జట్టు జాయింట్ కలెక్టరును కలిశారు. ఈ సందర్భంగా జె.సి. మాట్లాడుతూ మరింత శిక్షణ తీసుకుని జాతీయ జట్టుకు ఎంపికవ్వాలని ప్రోత్సహించారు. డి.ఎల్.డి.వో. రమణ మాట్లాడుతూ డిశంబరు 26 తేదీ నుండి ప్రారం భమైన ఆడుదాం ఆంధ్ర పోటీలలో రాష్ట్ర స్థాయి ఫైనల్‌లో మన జిల్లా జట్టు బాపట్ల జిల్లా జట్టుతో ఓటమి చెంది ద్వితీయ స్థానాన్ని పొంది రూ.3 లక్షల నగదు, పతకం, ధృవపత్రంతో పాటు ట్రోఫీని కైవసం చేసుకుందన్నారు. అలాగే జల్లా కబడీ జట్టు సెమీఫైనల్‌లో చిత్తూరు జిల్లా పై గెలిచి రూ.లక్ష నగదు బహుమతి, పతకం, ధృవపత్రాలతో పాటు ట్రోఫీని సాధించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోచ్ పి.వి.నాగేశ్వ రరావు, కబాడీ కోచ్, ఫిజికల్ డైరెక్టర్లు డి.ఎస్. శ్యాంప్రసాద్, సత్యవతి, ఖోఖో జట్టు కెప్టెన్ నవీన్, కబాడీ జట్టు కెప్టెన్ కె.త్రివేణి ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## పీచుమిఠాయిని నిషేధించే దిశగా ఏపీ ప్రభుత్వం



సాధారణంగా చిన్న పిల్లలకే కాకుండా పెద్దలకు కూడా పీచు మిఠాయిని చూస్తేనే నోరూరుతుంది. అయితే వీటిని తినడం వల్ల పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం కలుతుందంటూ తమిళ నాడు, పుదుచ్చేరిలో నిషేధం విధించారు. తాజాగా పీచు మిఠాయిని నిషేధించే దిశగా ఏపీ ప్రభుత్వం కూడా అడుగులు వేస్తోంది. పీచుమిఠాయి శాంపిల్స్‌ను సేకరించి పరీక్షలకు పంపాలని అన్ని జిల్లాల అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఆరోగ్య, రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ పీచుమిఠాయిలను సింథటిక్, అనుమతి లేని రంగులను ఉపయోగించి తయారు చేస్తున్నారని, ఇది క్యాన్సర్ కారకమని తెలిపారు. రోడమైన్ బీ, మెటానిల్ ఎల్లో వంటి రంగులు ఆరోగ్యానికి ప్రమాదకరమని చెప్పారు. నమూనాల సేకరణ, పరీక్షల ప్రక్రియలకు నెల రోజుల సమయం పట్టొచ్చని తెలిపారు. కృత్రిమ రంగు లేని పీచుమిఠాయిలను తినడం కూడా సరైనది కాదని అపరిశుభ్ర పరిస్థితుల్లో వీటిని తయారు చేస్తారని చెప్పారు. ప్రస్తుతం పండుగలు, జాతరలు ఉండటంతో వీటి అమ్మకాలు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

# జల జీవన్ మిషన్ వాటర్ స్కీమ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** సుంకరమెట్ట పంచాయతీ కే.బెడ్డ గుడ, లింబగుడ, కిన్నంగుడ గ్రామాలకు జల జీవన మిషన్ ద్వారా మంచినీరు సరఫరా చేయాలని లక్షల రూపాయలు కేటాయించినట్టు ప్రచారం జరుగుతుంది. ప్రభుత్వం సంబంధించిన అధికారులు నిర్లక్ష్యము వలన ఈరోజు వరకు ప్రాజెక్టు పూర్తి కాలేదు వేసవికాలం వెంటాడి వస్తున్న సరే అధికారులు కాంట్రాక్టులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండడం దుర్మార్గం కే బిడ్డ గుడ లో 14 లక్షలు, కిన్నంగుడలో 18 లక్షలు, లింబగూడలో 13 లక్షలతో సుంకరమెట్ట పంచాయతీ పరిధిలో పనులు ప్రారంభం చేశారు. పంచాయతీ ప్రథమ పౌరుడుగా అభివృద్ధి పనులపై సమీక్షలు చేసినప్పటికీ పనులు పూర్తి కాలేదు, అలాగే ముఖ్యంగా మంచినీటి సమస్యపై అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పనులు పూర్తి చేయడం లేదు ఆర్భాటంగా ప్రభుత్వం వైసిపి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలతో పార్టీ కార్యక్రమంలా ప్రచారానికి పరిమితమైంది. కాంట్రాక్టులు బిల్లులు లేక ఆవేదన చెందుతున్నారు. బిల్లులు లేకుండా జల జీవన మిషన్ ఎలా పూర్తి అవుతుందని అంటున్నారు. ఈ మూడు గ్రామాలకు ప్రారంభించిన పనులు వెంటనే పునర్ ప్రారంభం చేసి గ్రామాలకు మంచినీళ్లు తక్షణమే అందించాలని సర్పంచ్ గెమ్మెలి. చినబాబు డిమాండ్ చేయడం జరుగుతుంది .మంచినీరు అందించని ఎడల మండల కేంద్రంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

వైసిపి ప్రభుత్వ కాలంలో గ్రామాల అభివృద్ధి శూన్యం కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార ఆర్భాటంలో సుంకరమెట్ట పంచాయతీతో పాటు ఏజెన్సీలో ఎక్కడా గుక్కెడు నీళ్లు లేకుండా తీవ్రంగా నిర్లక్ష్యం చేసి ఆదివాసి గిరిజన ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, రాంబాబు, రామస్వామి, మొద్దు, చిన్నయ్య, అప్పా రావు, బిందెలతో నిరసన చేస్తూ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైసీపీ సర్కార్ కి బుద్ధి చెబుతాం

## విశాఖ స్వచ్ఛంద క్రైస్తవ సమాజం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో క్రైస్తవుల మీద దాడులు జరుగుతున్నాయి అని విశాఖ స్వచ్ఛంద క్రైస్తవ సమాజం ప్రతినిధి హనీ జాన్సన్ ఆందోళన వ్యక్తం చేశారు. జీ వీ ఎం సీ గాంధీ విగ్రహం వద్ద సమాజం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, క్రైస్తవులతో ఇక నుంచి తెల్లని దుస్తులు ధరించము అని బలవంతంగా రాయించుకున్నారు అని తెలిపారు. తాళ్ళ పాలెం లో క్రైస్తవుల మీద దాడి చేయించారు. రాంబిల్లిలో ఒక చర్చి కాల్చారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో మైనారిటీల మీద దాడుల నిరోధక చట్టం చేయాలి, ఆస్తుల భద్రతకు కూడా చట్టం చేయాలి అని డిమాండ్ చేశారు.

కాజునూరులో చర్చిలో ప్రార్థనలు చేస్తుంటే దాడులు చేయడం వల్ల ప్రార్థనలకు ఆటంకం కలుగుతోంది అన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించాలి అని కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. విశాఖలో 20 ఏళ్లుగా స్మశానం కోసం పోరాటం చేస్తున్నాము అని గుర్తు చేశారు. క్రీస్ట్ చర్చ్ ఫాస్టర్ మోకాన్ అనిల్ పాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విభజించి పాలించు విధానం కొనసాగుతోంది. విశాఖలో ఐదు వేల చర్చులు ఉన్నాయి. విశాఖలో క్రైస్తవులకు 20 లక్షల ఓట్లు ఉన్నాయి. తాము మైనారిటీ కాదు అని పేర్కొన్నారు. ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగి సత్తా చూపిస్తాము అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సమాజం ప్రతినిధి వి.కే. జేమ్స్, ఓ బి సీ సి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.హనీ జాన్సన్, నజరీన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.జోసెఫ్ ప్రకాష్, ఆర్ కె పి రాష్ట్ర అధ్యక్షుడు కే.ఈశ్వర్ దానియేలు, వి.కే. జేమ్స్, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం పల్లె విద్యార్థిని ఉండబట్ల అర్చన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం తాటితూరు పంచాయతీకి చెందిన ఉండబట్ల నర్సింగ్‌రావు కుమార్తె ఉండబట్ల అర్చన బొయిప్పాలెం చైతన్య కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం యంపిసి మెయిన్స్‌లో 97/100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. చైతన్య కళాశాల యాజమాన్యంతో పాటు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు.

విద్యార్థిని అర్చన మాట్లాడుతూ నాకు చదువు అంటే చాలా ఇష్టం. మా చిన్నాన్న అయిన ఉండబట్ల చిన్నారావు మంచి క్రమశిక్షణతో పాటు పట్టుదలతో చదివి మంచి పేరు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పేవారని, ఆయన అందించే స్ఫూర్తి తోనే నేను ఏదైనా సాధించగలననే నమ్మకం కలిగింది అని, నాకు మంచి భోదన అందించిన చైతన్య కళాశాల యాజమాన్యంకి, నా తల్లితండ్రులకు, బాబాయ్‌కి ధన్యవాదాలు అని తెలిపారు.

# వాలంటీర్ల ద్వారా 58 నెలలు వివక్షతలేని సేవలు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి మున్సిపల్ కార్యాలయం నందు బుధవారం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రాలతో సన్మానించే వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) హాజరై వాలంటీర్లకు నగదు బహుమతులను అందజేయడంతో పాటు, దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా చేపట్టినటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మన రాష్ట్రంలో చేపట్టి ప్రజాదరణ పొందారన్నారు. కనివిని ఎరుగని రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేపట్టి ఈ పథకాలను గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా మరియు వాలంటీర్ల ద్వారా ప్రజల ఇంటి వద్దకే చేరవేసే విధంగా ప్రణాళికా బద్ధంగా అమలుపరుస్తున్నారన్నారు. ఆనాడు ఏమైతే హామీలు ఇచ్చారో వాటిని అమలుపరుస్తూ ప్రజా నాయకుడిగా వెలుగొందుతున్నారు. ప్రజలకు ఏమి అవసరం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది వాలంటీర్లేనని, అంతటి ప్రాముఖ్యతను జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లకు కల్పించారన్నారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వాలంటీర్లకు వరుసగా నాలుగవ ఏడాది వాలంటీర్లకు అవార్డులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధమైనటువంటి ప్రోత్సాహాన్ని అందజేస్తున్న జగనన్న చేపట్టబోయే ప్రతి కార్యక్రమం కూడా ప్రజల చెంతకు చేరవేయడంలో చురుకుగా పని చేయాలని తెలుపుతూ వాలంటీర్ల తరపున జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ఎస్.కొండలరావు, ఎంపిడిఓ అప్పల నాయుడు, యలమంచిలి మున్సిపల్, నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయ, సచివాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున వాలంటీర్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏయూ తెలుగు విభాగంలో మాతృభాష పై అంర్జాతీయ సదస్సు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగం & సమైక్య భారతి మరియు ఆంధ్ర భవన్ (ప్రైమరీ & హయ్యర్ సెకండరీ స్కూల్) సంయుక్త నిర్వహణలో 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం తెలుగు భాషా విశిష్టత' అనే అంశం పై తెలుగు విభాగ సమావేశ మందిరంలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి, విశిష్ట అతిధిగా ఆర్ట్స్ & కామర్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు, గౌరవ అతిధిగా తుర్లపాటి నాగభూషణరావు, ఆత్మీయ అతిధులుగా సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య, తెలుగు విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య జి.యోహాన్ బాబు, ఆచార్య వెలమల సిమ్మన్న హాజరయ్యారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ మాతృ భాష మానవ మనుగడకు వారధిని, ప్రపంచంలో ఏ జీవికి ఇవ్వని అద్భుత అవకాశం మానవునికి లభించిందని తద్వారా మానవుడు తన అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి భాషను ఆయుధంగా చేసుకున్నాడని అలా ఆయా ప్రాంతాలలో మాట్లాడే భాషలకు రకరకాల పేర్లు పెట్టుకున్నాడని, ఇవన్నీ వారి వారి మాతృ భాషలుగా చెలామణి అవుతున్నాయని తెలిపారు. మాతృభాష వారిలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకోవటానికి నిర్మితమైన భావవాహిక అని అటువంటి మాతృ భాషను కాపాడుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు ప్రపంచం ఒక కుగ్రామంగా మారిన నేపథ్యంలో మాతృభాషతో పాటు ఇతర భాషలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాతృ భాషను గౌరవిస్తూనే అన్యభాషను ఆదరించాల్సిన ఆవశ్యకత మనందిరిపై ఉందన్నారు. ఈ దృక్పథం తోనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విద్యా విధానంలో మాతృ భాషలతో పాటు దేశ, విదేశ భాషలలో ను పాఠ్యంశాలను అనువదిస్తూ పాఠ్య పుస్తకాల రూపకల్పనకు నాంది పలకిందన్నారు. మాతృ భాషను విస్మరించిన ఏ వ్యక్తి అభ్యున్నతిలోకి రాలేడన్నారు. ప్రాచీన సాహిత్యంలో కనిపించే భీముడు, ప్రహ్లాదుడు, అభిమన్యుడు, కృష్ణుడు లాంటి వారందరూ తల్లి గర్భంలోనే మాతృ భాష ఆనవాళ్లను ఆకళింపు చేసుకున్నారని, అందుకే వారు చరిత్ర ప్రసిద్ధి చెందారని, దీనిని తెలుసుకోవాల్సిన అవసరం నేటి యువతపై ఉందన్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న పరిణామాలు, శాస్త్ర సాంకేతిక రంగాలను దృష్టిలో పెట్టుకొని యువత మాతృభాషతో పాటు దేశి విదేశీ భాషల సహకారంతో నైపుణ్యాలను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ & కామర్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదని అజంత భాషగా చెలామణి అయ్యే తెలుగు ప్రాచీన కాలంనుండే ఘనమైన చరిత్ర కలిగి ఉందన్నారు. తెలుగు వర్ణమాల మానవ నాడీమండల వ్యవస్థను చైతన్య పర్చగల శక్తి కలదని ప్రపంచంలో ఏ భాషకు ఇటువంటి శక్తి లేదన్నారు. ఇటువంటి వైవిధ్య భరిత భాష కాబట్టే అజంత భాష కాగలిగినదని అందుకే ప్రాచీన కాలం నాటి రాజులు, బ్రిటిష్ సామ్రాజ్యాధిపతులు తమ నాణేలపై తెలుగు భాషను ముద్రించుకున్నారని తెలిపారు. అవధాన విద్య, కవితలతో అల్లుకొని గిలిగింతలు పెట్టే అమ్మభాష అయిన మన మాతృభాష తెలుగును కాపాడుకోవాలన్నారు. గౌరవ అతిథిగా యు.కె. నుండి సీనియర్ జర్నలిస్ట్ తుర్లపాటి నాగభూషణరావు మాట్లాడుతూ భాష సమాజం పరస్పర సంభంధం కలవని అవి నిరంతరం మార్పుకు గురిఅవుతూనే ఉంటాయని అయితే మాతృ భాష మూలలను మర్చిపోకుండా మనుగడ సాగించినప్పుడే జాతి మనుగడ సాధ్యమౌతుందన్నారు. చాలామంది తెలుగు మాట్లాడితే ఏం ప్రయోజనం ఉంటుదంటున్నారని ఇది చాల బాధాకరమైన విషయమన్నారు. కన్నతల్లిని నిర్లక్ష్యం చేసిన వ్యక్తి సమాజంలో ఎటువంటి నిరాదరణకు గురౌతాడో మాతృభాషామ తల్లి కూడా వదిలేసిన వ్యక్తి తర్వాత అంతే భాధలకు గురౌతాడన్నారు. అందుకే మాతృ భాషల పట్ల మమకారం కలిగి అన్యభాషల పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. ఆత్మీయ అతిధిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ విద్య ఉమ్మడి జాబితాలో కాకుండా కేంద్ర జాభితాలో ఉండాలని అప్పుడే ప్రాంతీయ భాషలకు పూర్వ వైభవం వస్తుందన్నారు, ఇందుకోసం రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలుగు పరిశోధక విద్యార్థి ఇళ్ళ మురళీధర్ రచించిన అర్థనూట పదహార్లు, త్రిశతి, 25 ప్రదర్శనలు అనే గ్రంథాలు, మల్లిపురం జగదీష్ రచించిన మన్నెం ముచ్చట్లు అనే గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు సీనియర్ ఆచార్యులు ఆచార్య జి యోహాన్ బాబు, సమైక్య భారతి జాతీయ సమన్వయ కర్త పి. కన్నయ్య, డా॥ ఏ ఈశ్వరమ్మ, డా॥ బూసి వెంకటస్వామి, డా॥ కె. రత్నశేఖర్, డా॥ పెండ్యాల లావణ్య, డా॥ ఏ.వెంకటేశ్వర్లు పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# పాలనలోనే మార్పు తెచ్చింది జగన్





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ పాలనా విధానాల్లోని సమూల మార్పులు తీసుకొచ్చిన నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సత్కారాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాలనా విధానంలో ఇంత అద్భుత మార్పును తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డికి గిరిజనులందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అంటే ఏమో తెలియని పరిస్థితులను చూసామని నేడు ప్రతి ఒక్కరికీ ప్రతి కుటుంబాలలోనూ సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సాయం పొందే మార్పును జగన్ తీసుకొచ్చారన్నారు. రూపాయి అవినీతి లేని పారదర్శక పాలన అందించడం అందులో ఒక గొప్ప విషయం అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి వల్లే తాము ఈ తరహా ఆర్థిక సాయాన్ని పొందగలుగు తున్నామని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తామంతా గ్రామాలకు వెళ్ళినప్పుడు గిరిజన చెబుతున్నప్పుడు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని వారి సేవలకు గుర్తించి ప్రభుత్వం ఈ తరహా సత్కారాలు చేయడం శుభ పరిణామం అన్నారు.

**వారిని మాత్రం మర్చిపోకూడదు**

వాలంటీర్ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెడుతాన్నమన్నప్పుడు రెండు మూడు సంవత్సరాలు ఉత్తమ సేవలు అందించినప్పుడు కూడా ప్రతిపక్షాలు ఏ తరహా వ్యాఖ్యలు చేశాయో వాలంటీర్లను ఏ మాదిరిగా విమర్శలు చేశారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించు కోవాలని భాగ్యలక్ష్మి గుర్తు చేశారు. ఇది మాత్రమే కాకుండా మనకు మన ఊర్లోనే ఉపాధి కల్పించి మనకు ఒక గౌరవం ఇచ్చి ఈరోజు మనం అందిస్తున్న సేవలకు సత్కారాల రూపంలో ఆర్థిక సహకారం అందిస్తున్న వ్యక్తుల్ని కూడా మర్చిపోకూడదని చెప్పారు. వాలంటీర్ల పై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను పరోక్షంగా భాగ్యలక్ష్మి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం, స్థానిక సర్పంచ్ సమిడి వెంకట పూర్ణిమ, ఎంపీపీ కూడా రాజబాబు, ఎంపీటీసీలు సమర్థి శత్రుఘ్న, స్వాభి రాంచందర్, స్వాభి రామ్మూర్తి, కిల్లో నోబి, కిల్లో రామచందర్, నాయకులు, కార్యకర్తలు, మండలాధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటుకోవడానికి వేదిక సోషల్ మీడియా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖకు చెందిన హీరోయిన్ రేఖా భోజ్ తన యుట్యూబ్ చానెల్లో లక్షమంది సబ్స్క్రయిబర్స్ని పొందిన సందర్భంగా యు ట్యూబ్ సంస్థ సిల్వర్ బటన్ జ్ఞాపికను పంపి ఉన్నారు. ఈ మేరకు ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో బుధవారం ఆత్మీయుల సమక్షంలో ఆ జ్ఞాపిక కవర్ ఓపెనింగ్ కార్యక్రమం వైసీపీ నేత దాడి సత్యనారాయణ చేతుల మీదుగా చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశాఖ అమ్మాయికి ఈ గౌరవం దక్కడం సంతోషకరం అన్నారు. బిగ్ బాస్లో కూడా ఆమె ప్రతిభ కనబరుస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు వారికే గర్వ కారణం అని కొనియాడారు. హీరోయిన్ రేఖా భోజ్ మాట్లాడుతూ, ఆక్టర్ అయ్యే క్రమంలో యు ట్యూబ్ చానెల్ వద్దు అనుకున్నాను కాని, దర్శకుడు రాకేష్ రెడ్డి సలహా మీదట సోషల్ మీడియాలో పాపులర్ అయ్యాను అన్నారు. ప్రతిభ చాటుకోవడానికి సోషల్ మీడియా, యు ట్యూబ్ వేదిక అన్నారు.

దర్శకుడు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ సినిమా అనేది ఎనిమిదో వ్యసనం అన్నారు. యు ట్యూబ్ చానెల్ నిర్వహణ చాలా కష్టతరం అన్నారు.

వీ టి వి అధినేత వి.వి. వామన రావు మాట్లాడుతూ, కంటెంట్ నచ్చితేనే సబ్స్క్రైయిబర్స్ పెరుగుతారు అని తెలిపారు. యు ట్యూబ్ చానెల్ నిర్వహణలో పలు కష్టాలు ఎదురవుతాయి అన్నారు. హైదరాబాద్లో ఉన్న కంటెంట్ రైటర్స్ ఉత్తరాంధ్ర ప్రాంత వాసులే అన్నారు. తాను రెండు సినిమాలు, రెండు సీరియల్స్, 14 టెలీ ఫిల్మ్ చేశాను అని గుర్తు చేశారు. ఆమె యూ ట్యుబర్స్కి స్ఫూర్తిగా నిలిచారు అని కొనియాడారు. రంగ సాయి అధినేత బాదంగీరు సాయి మాట్లాడుతూ, రేఖా బోజ్ మాంగల్య, రంగీలా, డర్టీ పిక్చర్ సినిమాల్లో నటించారు. సామి సామి పాట ద్వారా పాపులర్ అయ్యారు. ఆమె జబర్దస్త్ వీడియోలు చేశారు అన్నారు.

కామెడీ క్లబ్ అధ్యక్షుడు త్రినాధ్ మాట్లాడుతూ, యు ట్యూబ్ ఛానెల్కి లక్ష మంది సబ్స్క్రయిబ్ రావడం అభినందనీయం అన్నారు. జూనియర్ నాగార్జున మాట్లాడుతూ, రంగీలా సినిమాలో తామిద్దరం నటించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ నాగార్జున, శివశ్రీ, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న సర్కార్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** వ్యక్తి అభివృద్ధికి, విజ్ఞానానికి మూల కారణమైన విద్యావ్యవస్థకు అడుగడుగునా జగన్ రెడ్డి సర్కార్ తూట్లు పొడుస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆరోపించారు.

భీమిలిలో విద్యా రంగంలో 80 ఏళు పైగా విశిష్ట సేవలు అందిస్తున్న సెయింట్ అన్స్ స్కూల్ మూసివేతపై గంటా నూకరాజు స్పందించారు. విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని, ప్రపంచ దేశాలతో పోటీపడి అధునాతనమైన సాంకేతిక విద్యను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి మాటలకు అర్థం ఇదేనా అని నిలదీశారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుండి భీమిలిలో సెయింట్ ఆన్ స్కూల్, సిబిఎస్ స్కూల్స్ ఉన్నాయని అన్నారు. కొన్ని వేలమంది విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించడంలో ఈ పాఠశాలల పనితీరే వేరని అన్నారు. అలాంటిది రాష్ట్రంలో ఉండే ఎయిడెడ్ పాఠశాలలను మూసివేసే ధోరణిలో అడ్డగోలు జీవోలు తీసుకొని వచ్చి పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ రెండు పాఠశాలల నుండి చదువుకున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో మంచి భవిష్యత్తులో ఉన్నారని, కార్పొరేట్ పాఠశాలలో తన పిల్లలను చదివించుకోలేని పేద కుటుంబాలకు మెరుగైన విద్యను అందించడంలో ఈ పాఠశాలల పనితీరే వేరని అన్నారు. ఒక్కొక్క పాఠశాలలో సుమారుగా వెయ్యి మంది విద్యార్థులు ఉన్నారని, ఉన్న ఫళంగా మూసివేస్తే వారి చదువులు ఏమి కావాలని అన్నారు. ఎయిడెడ్ పాఠశాలల ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలని లేదా ప్రైవేటు పాఠశాలలుగా నడుపుకోవాలని ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం ఏంటని అన్నారు. పాఠశాలల ఆస్తులే ప్రభుత్వానికి కావాలా? నాణ్యమైన విద్య అవసరం లేదా? అని ప్రశ్నించారు. వ్యక్తి వికాశానికి విద్యే మూలమని అలాంటి విద్యా వ్యవస్థకు తూట్లు పొడవడమేంటని అన్నారు. 1940లో స్విట్జర్లాండుకు చెందిన సెయింట్ ఆన్ సిస్టర్స్ ఈ పాఠశాలలను స్థాపించారని, నిర్విరామంగా నేటికి 84 ఏళ్లుగా విద్యా రంగంలో నాణ్యమైన విద్యతో మెరుగైన సేవలు అందించారని అన్నారు. ఒకపక్క విద్యా రంగం, మరోపక్క వైద్య రంగంలో కూడా విశిష్టమైన సేవలు అందించిన ఎయిడెడ్ పాఠశాలలను కొనసాగించాలని స్థానిక ప్రజలు తరపున గంటా నూకరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# ఫోర్జరీ ఇంటి పట్టాల స్కాంపై దర్యాప్తుపై జీవీఎంసీ వెనకడుగు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫోర్జరీ ఇంటి పట్టాల స్కాంపై దర్యాప్తుకు జీవీఎంసీ అధికారులు వెనకడుగు వేస్తున్నారని ఆర్.టి.ఐ యాక్టివిస్ట్ రెడ్డి వెంకట్రావు అన్నారు. జీవీఎంసీ జోన్ - 5 రెవిన్యూ విభాగంలో 132 ఇండ్ల పట్టాల ఫోర్జరీకి పాల్పడినట్లు ఆర్.టి.ఐ ద్వారా సేఖరించిన సమాచారమును ఆధారాలతో బుధవారం విజెఎఫ్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిభందనల ప్రకారము భవనములను నిర్మాణము చేసుకొని ఇంటి పన్ను విధించమని జీవీఎంసీ రెవిన్యూ విభాగముకి సంబందిత పత్రములు సమర్పించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న, అర్థం కాని సాంకేతిక పదాలతో కొర్రీలు వేస్తూ రిజెక్ట్ చేస్తుంటారని, అధికారుల ముందు బాధను తెలియ చేయాలని వెళ్తే మరొక్కసారి దరఖాస్తు చేసుకోమని సలహా ఇస్తుంటారన్నారు. దరఖాస్తుదారులు సచివాలయం, జోనల్ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా కొన్ని నెలల పాటు పన్ను విధించుకోలేని పరిస్తితి ఉందని, అయితే నిభందనలకు విరుద్ధంగా నిషేధిత ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేసిన ఆక్రమణదారులకు కొన్ని రోజులలోనే నకిలీ ఇంటి పట్టాలతో ఇంటి పన్నుల పేరు మార్పు చేసి, జోన్-5లోని కొందరు రెవిన్యూ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం 100 చదరపు గజాల గల అక్రమ నిర్మాణములకు జీ.ఓ. నెం 296, 388 అనుసరించి నిబంధనల ప్రకారము అర్హులయిన వారికి క్రమబద్ధీకరిస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానముతో జియో టాగింగ్, బర్కాడ్లు, గూగుల్ మేప్స్ తదితర అంశంములతో పట్టాలను మంజూరు చేసి అందజేసి, అక్రమ నిర్మాణదారులకు పట్టాలను మంజూరు చెయ్యకుండా నిరాకరించిందని తెలిపారు. జోన్ లోని కొంతమంది రెవెన్యూ సిబ్బంది అర్హులయిన వారి మంజూరు కాబడిన ఇంటి పట్టాలను జియో టాగింగ్, బర్కాడ్లు, గూగుల్ మప్స్, లబ్దిదారుని పేర్లు ఫోర్జరీ, టాంపరింగ్ చేసి అనర్హులయిన కబ్జాదారుల పేరులు, హద్దులు వాటిలో నమోదు చేసి జోన్ లోని 34, 35, 37, 38, 47, 48, 49 వార్డులలో గల వందలాది మందికి అడ్డగోలుగా ఇంటిపన్నులు వేశారన్నారు.

2019 ఏప్రిల్ నుండి 2021 జూన్ వరకు 423 నకిలీ ఇంటి పట్టాలతో మ్యుటేషన్లు డాక్యుమెంట్లు లేకుండా జరిపారని, ఒక్కొక పుస్తకానికి 30 వేలు నుండి 50 వేలు చొప్పున చేతులు మారినట్టు తెలిపారు. వీటిపై అప్పటి జడ్సీ మల్లయ్య నాయుడు, డీసీఆర్ నల్లనయ్య, , ఏడీసీ సన్యాసి రావుకు ఫిర్యాదులు అందిన, సర్వ సభ్య సమావేశంలో చర్చలు జరిపిన చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై ఓ న్యాయవాది ఆర్.టి.ఐ యాక్ట్ ద్వారా సమాచారం కోరిన, రెవెన్యూ అధికారులు ఇవ్వలేదని, కమిషన్ ముందు హాజరుకావాలని సమాచార కమిషనర్ ఆదేశించిన హాజరు కాలేదని తెలిపారు. గైర్హాజరైనందున సంబంధిత రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ను సమాచార కమిషన్ ఆదేశించినా చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. నకిలీ ఇళ్ల పట్టాలను సీతమ్మధారలోని ఎమ్మార్వో కార్యాలయానికి పంపగా అవి నకిలీవని ఎమ్మార్వో నిర్ధారించారని తెలిపారు. నకిలీ పట్టాల స్కాంలో ప్రధాన పాత్ర పోషించిన జెడ్ సి పి సింహాచలం, రెవెన్యూ అధికారులు సిహెచ్ రామనారాయణ, మురళీధర్, ఆర్వి అప్పారావు, ఎస్కే సుబాన్, శివకుమార్, ఆయా వార్డుల అడ్మిన్ కార్యదర్శులను విజిలెన్స్, సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.









VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676